Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 52 పేజీలు 8 వెల : 5 శుక్రవారం 15 ఆగష్టు 2025






Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 52 పేజీలు 8 వెల : 5 శుక్రవారం 15 ఆగష్టు 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

టారీఫ్

బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/-
ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/-
ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/-

బ్లాక్ & వైట్ పేజి
బ్యాక్ పేజి : 20,000/-
ఇన్నర్ పేజి : 20,000/-
ఫ్రంట్ పేజి : 30,000/-

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



## 30 ఏళ్ల తర్వాత చరిత్ర తిరగరాశాం

### కష్టపడిన నేతలు, కార్యకర్తలకు అభినందనలు

### జడ్పీటిసిల విజయంపై చంద్రబాబు హర్షం

అమరావతి: రెండు చోట్లా టీడీపీ ఘన విజయంపై సీఎం చంద్రబాబు స్పందించారు. కడప జిల్లా టీడీపీ నేతలంతా పులివెందుల విజయం పట్ల స్పందించాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరిగాయని పేర్కొన్నారు. 30 ఏళ్ల తర్వాత చరిత్ర తిరగరాశామని ఆయన ఉద్ఘాటించారు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరిగాయి కాబట్టి.. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలకు 11 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. అలాగే ఒంటిమిట్ట గెలుపుపైనా హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎన్నికల్లో కష్టపడి టీడీపీకి ఘన విజయాన్ని సాధించిన ప్రతి నాయకుడు, కార్యకర్తకు సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి ఘన విజయం సాధించారు. 6,735 ఓట్ల మెజారిటీతో టీడీపీ అభ్యర్థి లతారెడ్డి గెలిచారు. ఈ ఘన విజయంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో టీ–డీపీ అభ్యర్థి ఘన విజయంపై మంత్రులతో మాట్లాడారు. కడప జిల్లాలోని టీడీపీ నేతలంతా పులివెందుల విజయం పట్ల స్పందించాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. పులివెందుల కౌంటింగ్‌లో 30 ఏళ్ల తర్వాత ఓటు– వేశామని ఓటర్లు స్లిప్ పెట్టారని .. అంటే అక్కడ పరిస్థితులు ఎలా ఉన్నాయనేది ప్రజలు గమనించాలని సూచించారు. టీడీపీ నేతలు పులివెందుల విజయంపై ప్రజలను చైతన్యం చేసే విధంగా మాట్లాడాలని మార్గ నిర్దేశం చేశారు. పులివెందులలో జగన్ రెడ్డి అరాచకాల నుంచి ప్రజలు ఇప్పుడిప్పుడే బయట పడుతున్నారని నొక్కిచెప్పారు. 30 ఏళ్ల తర్వాత పులివెందుల ప్రజలు ఓటు వేశారనేది ఏపీలో ప్రజలకు తెలియచేయాలని సీఎం చంద్రబాబు చెప్పారు. ఎన్నికలు ప్రజాస్వామ్యయుతంగా జరిగాయని కూడా చెప్పాలని మంత్రులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశంచేశారు.



## రాబోయే 24గంటలల్లో కోస్తాంధ్ర, యానాంలో ఆకస్మిక వరద ముప్పు

అమరావతి: అల్పపీడనం ప్రభావంతో ఏపీలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాబోయే 24 గంటల్లో రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఆకస్మిక వరద (ఫ్లాష్ ఫ్లడ్) ముప్పు పొంచి ఉందని భారత వాతావరణ విభాగం తెలిపింది. తూర్పుగోదావరి, గుంటూరు, కృష్ణా, పశ్చిమగోదావరి, కేంద్ర పాలిత ప్రాంతం యానాంకు ఫ్లాష్ ఫ్లడ్ హెచ్చరికలు జారీ చేసింది. దీంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. మరో వైపు బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం శుక్రవారం మరింత బలపడి అల్పపీడనంగా మారే అవకాశముందని విశాఖ వాతావరణకేంద్రం అధికారి జగన్నాథ్ కుమార్ తెలిపారు. పశ్చిమ మధ్య - వాయవ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం.. పశ్చిమ వాయవ్య దిశగా ఉత్తరాంధ్ర -ఒడిశా వైపు కదిలే అవకాశముందని పేర్కొన్నారు. దీని ప్రభావంతో రాగల వారం రోజుల పాటు కోస్తాంధ్రలో వర్షాలు పడే అవకాశముందని తెలిపారు. గురువారం శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి, విజయనగరం, నంద్యాల, పల్నాడు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్టు చెప్పారు. గడచిన 24 గంటల్లో ఏలూరులో 22, ముమ్మిడివరంలో 18, అమలాపురంలో 13 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. కళింగపట్నం, విశాఖ, కాకినాడ, మచిలీపట్నం పోర్టుల్లో ప్రమాద సూచికను ఏగురవేశారు. భారీ వర్షాల నేపథ్యంలో కృష్ణా నది పరివాహక, లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. పంట్లు, నాటు పడవలపై నదిలో ప్రయాణించవద్దని సూచించారు. వరద నీటిలో ఈతకు వెళ్లడం, చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. విజయవాడ ప్రకాశం బ్యారేజీ వద్ద ఎగువ నుంచి వరదలతో అధికారులు అప్రమత్తమయ్యారు.




## పులివెందుల,ఒంటిమిట్టలపై వైకాపా లంచ్ మోషన్

అమరావతి:వైఎస్సార్ కడప జిల్లాలోని పులివెందుల, ఒంటిమిట్టలో జడ్పీటీసీ ఉప ఎన్నికలకు సంబంధించి వైకాపా దాఖలు చేసిన లంచ్‌మోషన్ పిటిషన్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. పులివెందుల జడ్పీటీసీ పరిధిలోని 15 పోలింగ్ కేంద్రాల్లో, ఒంటిమిట్టలోని 30 పోలింగ్ కేంద్రాల్లో రీ పోలింగ్ నిర్వహించాలని వైకాపా పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. రీ పోలింగ్ అంశంపై ఈసీ నిర్ణయం తీసుకుంటుందని, ఈసీ నిర్ణయాల్లో తాము జోక్యం చేసుకోలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలో వైకాపాకు ఘోర పరాభవం ఎదురైంది. పులివెందులలో తెదేపా అభ్యర్థి లతారెడ్డి 6,035 ఓట్ల మెజార్టీతో గెలిచారు. వైకాపా అభ్యర్థి హేమంత్‌రెడ్డి డిపాజిట్ కోల్పోయారు. వైకాపాకు 683 ఓట్లు– లభించాయి. స్వతంత్ర అభ్యర్థులు, కాంగ్రెస్‌కు 100 లోపు ఓట్లు– లభించాయి. ఈ స్థానానికి తెదేపా, వైకాపా, కాంగ్రెస్ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కలిపి 11 మంది పోటీ–పడ్డారు.




7లో..

## పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటిసిల గెలుపు

ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారన్న లోకేశ్

లతారెడ్డిని ఫోన్‌లో అభినందించిన నారా భువనేశ్వరి

ఏపీ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి సొంత గడ్డపై 30 ఏళ్ల తర్వాత టీడీపీ తన జెండా ఎగరవేసింది. దీంతో పార్టీ అగ్రనేతలతో సహా ప్రతి ఒక్కరూ.. సంబరాలు చేసుకుంటున్నారు. ప్రజలు ప్రజాస్వామ్యానికి మద్దతు తెలిపారని హర్షం వ్యక్తం చేస్తున్నారు.



7లో..

## ఎప్పటికైనా అఖండ భారత్ ఏర్పాటు తప్పదు

అనివార్య పరిస్థితుల్లో ఆనాడు దేశ విభజన

కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ



7లో..

## ఎన్నికల సంఘానికి గట్టి దెబ్బ

తొలంగించిన 65లక్షల పేర్లనుప్రచురించండి

మరణించిన 22లక్షల మంది వివరాలు వెల్లడించండి

19వ తేదీలోపు వివరాలు ఇవ్వండి...

22 నాటికి మాకు ఇవ్వండి

బీహార్‌లో ఓట్ల తొలగింపు వ్యవహారంపై విచారణ

ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశం

ఓటర్ల జాబితాలో మరణించిన, వలసవెళ్లిన, ఇతర నియోజకవర్గాలకు తరలిన ఓటర్ల పేర్లను ఎందుకు వెల్లడించలేరని ఈసీని సర్వోన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. ఆ పేర్లను ఎందుకు బహిర్గతం చేయకూడదని.. తద్వారా బాధితులు 30 రోజుల్లోపు పరిష్కార చర్యలు తీసుకోవచ్చు కదా అని తెలిపింది. పౌరుల హక్కులు రాజకీయ నేతలపై ఆధారపడి ఉండకూడదని భావిస్తున్నట్లు చెప్పింది. అయితే.. తొలగించిన వ్యక్తుల జాబితాను పార్టీలకు ఇచ్చినట్లు ఈసీ వెల్లడించింది. జిల్లా స్థాయిలో ఈ వివరాలను పంచుకునేందుకు సిద్ధమని తెలిపింది.

22 లక్షల మంది మరణించినట్లయితే, దానిని బూత్ స్థాయిలో ఎందుకు వెల్లడించలేదని, పౌరుల హక్కులు రాజకీయ పార్టీలపై ఆధారపడి ఉండాలని తాము కోరుకోవడం లేదని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. 65 లక్షల మంది పేర్లను, వారిని తొలగించడానికి గల కారణాన్ని ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరచాల ని సూచించారు. ఆ విషయాన్ని గరిష్ట సర్క్యులేషన్ ఉన్న స్థానిక భాషా వార్తాపత్రికల ద్వారా, దూరదర్శన్, ఇతర ఛానెళ్ల ద్వారా ప్రచారం కల్పించాలని సూచించింది.



7లో..

## ప్రజాస్వామ్యం గురించి మీరు మాట్లాడడమా?

మీరు అసెంబ్లీకి వస్తారా రారో చెప్పండి

మీవల్ల రెండుప్రశ్నలు వేస్ట్ అవుతున్నాయి

జగన్ తీరుపై మండిపడ్డ స్పీకర్ అయ్యన్న పాత్రుడు

Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018
ఉత్తేజిత
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
దినపత్రిక

## సంపాదకీయం

## ఆత్మవిమర్శ చేసుకునే సమయమిది !

భారతదేశం 79వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్న వేళ..పాలకులు, ప్రభుత్వసంస్థలు ఆత్మవిమర్శచేసుకుని ముందుకు సాగాల్సి ఉంది. మనం నిజాయతీగా పాలన చేస్తున్నామా అని కేంద్ర, రాష్ట్ర పాలకులు ఆలోచన చేయాలి. ఇన్నేళ్లయినా ఇంకా దరిద్రం తొలగిపోలేదు. ఇన్నేళ్లయినా ఇంకా పేదలు పేదలుగా ఉండి పోతున్నారు. పెద్దలు మరింత పెద్దలుగా మారుతున్నారు. ఆస్తులు, అంతస్తులు, డబ్బులు కొద్ది మంది వద్దే పరిమితం అవుతున్నాయి. ఇలా ఎందుకు జరుగుతుందో ఆలోచన చేయాలి. పేదల ఆకలి తీర్చే పేరుతో దుబారాలు చేస్తున్నారు. రాజకీయ నేతలు తమ విలాసాలకు ప్రజాధానం వృథా చేస్తున్నారు. పెన్షన్లు పంచడానికి విమానాలు, ప్రత్యేక హెలికాఫ్టర్లు ఎక్కి ఊరేగుతున్నారు. 43 ఏళ్ల క్రితం కిలో రెండు రూపాయల బియ్యం ఇస్తే... ఇప్పుడు దాని ధర రూపాయికి పడిపోయింది. ఇలా అన్ని సరుకుల ధరలు పడిపోయాయా అంటే లేదు. పేదలు ఇంకా ఉన్నారంటే పాలకుల అసమర్థతగానే చెప్పుకోవాలి. సామాజిక సంక్షేమ పథకాల దుర్వినియోగం వంటి ఆరోపణలతో ఇటీవల ప్రజాస్వామ్య సమగ్రతపై నీలినీడలు కమ్మేశాయి. పాలన సక్రమంగా సాగడం లేదనడానికి ఈ పథకం ఒక్కటి చాలు. ఇకపోతే 79 ఏళ్ల తరవాత కూడా స్వేచ్ఛగా ఓటేయలేకపోతున్నాం. మనం ఓటేయడానికి వెళ్లే సరికి ఆ ఓటు ఎవరో ఒకరు వేసి పోతున్నారు. ఇదంతా కేవలం ఎన్నికల సంఘం అనుసరిస్తున్న లోపభూయిష్ట విధానంగానే చూడాలి. ఎందుకంటే పక్కాగా ఓటరు కార్డు నేటికీ అమల్లోకి రాలేదు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటేయాలన్న ఆంక్షలు లేవు. ఈ రెండు అమలయితే ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. ఒకటి పక్కాగా ఓటరుకార్డు ఉండాలి. ప్రతి ఒక్కరూ విధిగా ఓటేయాలి. ఈ రెండు అంశాలపై ఎన్నికల సంఘం దృష్టి పెట్టాలి. ఆధార్, పాన్ కార్డు తరహాలో ఓటుకు పక్కా పర్మినెంట్ నంబర్ ఉంటే ఇక దొంగ ఓట్ల ప్రశక్తి రాదు. 79వ స్వాతంత్ర్య దినోత్సవంజరుపుకుంటున్న వేళ ఎన్నికల సంఘం ఈ రెండు అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలి. పాలకులు తామే నిరంతరంగా అధికారంలో ఉండేందుకు నానాగడ్డీ కరుస్తున్నారు. అదే ఇప్పుడు దొంగ ఓట్లు, బూతుల క్యాప్చర్ వంటి సమస్యలకు దారితీస్తోంది. దీనిని నివారించగలగాలి. దేశంలో ఓటరు జాబితాల తయారీ, సవరణ కసరత్తును చేపట్టే అధికారం ఎన్నికల సంఘానికి ఉంది. ఇది నిరంతర ప్రక్రియ కూడా. ఓటరు జాబితాను ఏటా సవరించడంలో తప్పు లేదు. అయితే పర్మినెంట్ ఓటరు కార్డు ద్వారా చనిపోయిన వారి పేర్లు తొలగించేందుకుమాత్రమే సవరణ జరగాలి. 18 ఏళ్లు నిండిన వారు విధిగా ఓటరుగా నమోదు చేయించే ప్రక్రియ రావాలి. అంతే తప్ప ఓటరు జాబితా సవరణను పెద్ద తతంగంగా చేయరాదు. పర్మినెంట్ ఓటర్ కార్డు వస్తే..నిరంతరంగా మార్పులు చేర్పులు చేయాల్సిన అసరం రాకపోవచ్చు. ప్రపంచం లోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా భారతదేశం ఖ్యాతిని పొందింది. లక్షలాది మంది స్వేచ్ఛగా, నిష్పాక్షి కమైన ఎన్నికల ద్వారా సమర్థులైన నాయకులను ఎన్నుకునే అవకాశం మనదేశంలోనే ఉంది. శక్తివంతమైన ఎన్నికల పక్రియకు చాలా కాలంగా ప్రశంసలు పొందింది. అయితే, ఓటర్ల జాబితాలో అవకతవకలు, జెర్రీ మాండరింగ్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ట్యాంపరింగ్ వంటి ఆరోపణలు తరచూ వస్తున్నాయి. ఇవన్నీ తప్పకుండా సమీక్షించాల్సిన అసవరం ఉంది. భారత ప్రజాస్వామ్యంపై వాటి ప్రభావం, ఎన్నికల పక్రియలో ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకు తక్షణ సంస్కరణలను పరిశీలించాల్సిందే. ఇటీవల బీహార్‌లో ఓటర్ల సవరణ సందర్భంగా పెద్ద ఎత్తున ఓటర్ల జాబితా తారుమారు జరిగాయనే ఆరోపణలు వచ్చాయి. దీనిపై ప్రతిపక్షాలు ఆందోళనకు దిగాయి. నకిలీ ఓటర్లు లేదా చెల్లని చిరునామా గల ఓటర్లు, ఒకే అడ్రస్‌లో నమోదు చేసుకున్న బల్క్ ఓటర్లు, గుర్తించలేని ఫోటోలు ఉన్న ఓటర్లు, నకిలీలు, మొదటిసారి ఓటర్లను నమోదు చేసే ఫారం 6 దుర్వినియోగం వంటివాటిపై ఇసి నిష్పక్షపాతంగా విచారణ చేయాలి. ఇవన్నీ చక్కబెట్టుకుం టూనే.. స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత భారత ఎన్నికల కమిషన్ పైన ఉంది. అయితే తరచూ వస్తున్న ఇలాంటి ఆరోపణలపై స్పందించకపోవడంతో తీవ్రవిమర్శలు ఎదుర్కొంటోంది. ఇది ఎన్నికల కమిషన్ నిష్పాక్షికత, పారదర్శకత పట్ల అనుమానాలను లేవనెత్తుతోంది. స్పష్టంగా చదువ గలిగే ఓటర్ల జాబితాను అందించేందుకు నిరాకరించడం మరిన్ని అనుమానాలను రేకెత్తిస్తోంది. ఒక పార్టీకి అనుకూలంగా నియోజకవర్గ హద్దులను తారుమారు చేసే పద్ధతిపైనా ఇసి దృష్టి సారించాలి. తమకు అనుకూలమైన ఫలితాలు రాబట్టేందుకు నియోజకవర్గాల రూపురేఖలు మార్చేందుకు ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాలకులు వ్యూహాత్మకంగా కొత్త ఓటర్లను చేర్చడమో, తొలగించడమో చేస్తున్నట్లు తరచూ ఆరోపణలు వస్తున్నాయి. ఓటర్ల జనాభాలో చిన్నమార్పు ఫలితాలను నిర్ణయించే అవకాశం ఉంటుంది. డీలిమిషన్ పక్రియలో పారదర్శకత లేకపోవడం, ఈ సమస్య పరిష్కారానికి ఇసి విముఖత చూపించడం వల్ల, అధికార పార్టీ ఎన్నికల సరిహద్దులు తనకు అనుకూలంగా మార్చి, పాలనా పక్రియపై తన ప్రభావం చూపుతోందనే ఆరోపణలు వస్తున్నాయి. భారత ఎన్నికలలో ఇవిఎం ట్యాంపరింగ్ ఆరోపణలు ఎంతో కాలంగా వివాదా స్పదంగా మారాయి. ఈ మధ్య ఓటర్ల జాబితా తారుమారు కీలక అంశం అయింది. అయితే ఇవిఎంల ట్యాంపరింగ్‌కు కచ్చితమైన ఆధారాలు లేవు. ఓట్ల లెక్కింపులో పారదర్శకతను నిర్ధారించే వివి పాట్‌లను విస్తృతంగా ఉపయోగించాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌ను ఎన్నికల కమిషన్ పట్టించుకోకపోవడం ఎన్నికల వ్యవస్థపై నమ్మకాన్ని క్షీణింపజేస్తోంది. అలాగే ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను దుర్వినియోగం చేస్తున్నదనే ఆరోపణలు ఉన్నాయి. ప్రత్యక్ష నగదు బదిలీ, సబ్సిడీతో ఆహారం, ఇళ్ల నిర్మాణ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను ఓటర్లను, ముఖ్యంగా గ్రామీణ, ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాలను ఆకట్టుకునే సాధనాలుగా మారాయి. ఇలాంటి ఉచిత పథకాలపైనా ఇసి దృష్టి సారించాలి. ఈ పథకాలు పేదల స్థితిగతులను మెరుగుపరచేందుకే అని చెబుతున్నా అధికార,ప్రతిపక్షపార్టీలు మాత్రం వ్యూహాత్మకంగా ఎన్నికలే లక్ష్యంగా ప్రకటనలు చేస్తున్నాయి. ఓటర్ల జాబితా తారుమారు, జెర్రీ మాండరింగ్, ఇవిఎంలపై అనుమానాలు, సంక్షేమ పథకాల దుర్వినియోగాల ప్రభావం భారత ప్రజాస్వామ్య పక్రియ చట్టబద్ధతకు తీవ్ర ముప్పును కలిగిస్తున్నాయి. ఎన్నికల కమిషన్ నిష్పాక్షికంగా వ్యవహరించలేకపోతే ప్రజాస్వామ్యం లేదనే చెప్పాలి. ఎన్నికల వ్యవస్థ పక్షపాత ధోరణితో ఉందన్న ఆరోపణలకు ఇసి జవాబుదారీగా ఉండాలి. సమస్యలపై ఆరోపణలు రాగానే నిజాయితీగా నిలబడాలి. విమర్శలకు జవాబు ఇవ్వాలి. అప్పుడే మన ప్రజాస్వామ్యం బలపడుతుంది. భారతదేశ ప్రజాస్వామ్య పరిరక్షణకు తక్షణ సంస్కరణలు అవసరం అన్న విషయం గుర్తిస్తేనే మనం మరింత బలంగా మనుగడ సాధించగలం.

## ఓట్ చోరీ పదంతో ప్రజలను అవమానించొద్దు

న్యూఢిల్లీ: దేశంలో అనేక చోట్ల ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా విపక్ష పార్టీలు చేస్తున్న ప్రచారంపై కేంద్ర ఎన్నికల సంఘం మరోసారి తీవ్రంగా స్పందించింది. ఈ క్రమంలో 'ఓటు- చోరీ' అనే పదాన్ని పదే పదే వినియోగించడాన్ని తప్పుపట్టిన ఈసీ.. తప్పుడు కథనాలకు కారణమయ్యే 'అసభ్యకర పదాలు' ప్రచారం చేసే బదులు ఆధారాలు చూపించాలని పేర్కొంది. ఒక వ్యక్తి-ఒకే ఓటుకు సంబంధించిన నిబంధన తొలి ఎన్నికలు జరిగిన 1951-52 నాటి నుంచి అమల్లో ఉంది. ఏ ఎన్నికల్లోనైనా ఎవరైనా రెండుసార్లు ఓటు వేసినట్లు ఆధారాలు ఉంటే లిఖితపూర్వక అఫిడవిట్ ఎన్నికల సంఘానికి ఇవ్వండి. ఎటువంటి ఆధారాలు లేకుండా దేశంలోని ఓటర్లందర్నీ 'చోర్'గా పిలవడం సరికాదని ఎన్నికల సంఘం పేర్కొంది. ఇటువంటి చెడు పదబంధాలు ప్రచారం చేయడం కోట్లాది మంది ఓటర్లు, లక్షలాది మంది ఎన్నికల సిబ్బందిపై దాడిగా ఇసి అభివర్ణించింది. ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తున్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ.. కర్ణాటకలోని ఒక్క మహాదేవపుర నియోజకవర్గంలోనే లక్ష ఓట్లు- చోరీకి గురయ్యాయని ఇటీవల ఆరోపించారు. బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ పరిధిలో ఉన్న ఈ అసెంబ్లీ స్థానంలో ఓడిపోవడం వల్లే కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి అక్కడ ఓటమి పాలయ్యారని అన్నారు. వీటిపై స్పందించిన ఎన్నికల సంఘం.. ఆరోపణలకు లిఖితపూర్వంగా డిక్లరేషన్ ఇవ్వాలని కోరిన విషయం తెలిసిందే. అయినప్పటికీ ఓటరు జాబితాల్లో తప్పిదాలకు సంబంధించి వివిధ అంశాలను లేవనెత్తుతూ ఎన్నికల సంఘం పనితీరుపై కాంగ్రెస్ నేత విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు. రాహుల్ ఆరోపణలను బిజెపి కూడా ఎప్పటికప్పుడు తిప్పికొడుతోంది. తాజాగా సోనియా పౌరసత్వానికి ముందే ఓటరు జాబితాలో పేరు చోటు చేసుకోవడాన్ని బిజెపి బయటపెట్టింది. ఓటమి పాలైన ప్రతిపక్షం నిరాశ నిస్పృహలతో చేసే విమర్శలుగా బిజెపి ఈ ఆరోపణలను కొట్టిపారేసింది. ప్రజల తీర్పును కాంగ్రెస్ అవమానిస్తోందని రవిశంకర్ ప్రసాద్, దేవేంద్ర ఫడ్నవీస్ వంటి వారు ఆరోపించారు. అయినా బహుళ ప్రతిపక్ష పార్టీలు, పౌరసమాజం, స్వతంత్ర దర్యాప్తు సంస్థలనుంచి ఆందోళనలు పెరుగుతూనే ఉన్నాయి. మొదట ఇసిఐ యంత్రాలతో చదువగలిగే ఓటర్ల జాబితాలను విడుదల చేయాలి.

## వైసీపీ పాలకుల నిర్లక్ష్యం మద్దిగుండం చెరువుకు గండి...!





**నీట మునిగిన పంట పొలాల రైతులను ఆదుకుంటాం...**

**త్వరగా గండి పూడ్చివేత పనులు చేపట్టండి.**

**మద్దిగుండం చెరువు పరిశీలించిన ఎమ్మెల్యే**

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి ఆగస్టు 14:**

వైసీపీ పాలకుల నిర్లక్ష్యం ఫలితమే మద్దిగుండం చెరువుకు గండి పడిందని ఇదేళ్ల పాలనలో ఒక్క రూపాయ కూడా చెరువు మరమ్మతులకు కేటాయించలేదని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య అన్నారు. గురువారం మిడుతూరు మండలం జలకనూరు గ్రామం లోని మద్దిగుండం చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారీ వర్షాలు వలన చెరువుకు దాదాపు 7వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరిందని, 11వ తేది సాయంత్రం చెరువు తూము వద్ద నీరు లీక్ అవుతుందని రైతుల ద్వారా సమాచారం అందిందన్నారు. హుటాహుటిన రాత్రి గండి పడిన ప్రదేశాన్ని అధికారులతో కలిసి పరిశీలించడం జరిగిందన్నారు. గత ఇదేళ్ల వైసీపీ పాలనలో నాయకులు గాని అధికారులు కానీ పట్టించుకున్న పాపన పోలేదన్నారు. వారి నిర్లక్ష్యం వలనే చెరువులో చుక్క నీరు నిలవలేదన్నారు. గండి పూడ్చి వేతకు రూ. 40లక్షలు ఖర్చు అవుతుందన్నారు. నివేదికలు సిద్ధం చేసి కలెక్టర్ కు పంపించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. వర్షాలు తగ్గిన తర్వాత పనులు చేపడుతామని తెలిపారు. 3వేల నుంచి 5వేల ఇసుక బస్తాలతో తాత్కాలికంగా గండి పూడ్చివేత పనులు త్వరగతినచేపట్టాలని అధికారులను ఆదేశించారు .ఉపాధి హామీ పథకం కింద నిధులు కేటాయించి చెరువుకు అప్రోచ్ రహదారి నిర్మాణం చేపడుతమన్నారు. చెరువు కు గండి పడడం తో పంట పొలాలు నీట మునిగి 20ఎకరాలలో నష్టం జరిగిందన్నారు.రైతులకు నష్టం పరిహారం చెల్లించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెల్లి నష్టపోయిన రైతులను ఆదుకుంటమన్నారు.రైతుల పంట పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. పంట నష్టం అంచనాల సిద్ధం చేయాలని తహసీల్దార్ ను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, డిఈ బసవ రాజు, నందికొట్కూరు రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం, సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి, టీడీపీ నాయకులు మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి, శివరామి రెడ్డి, పలుచాని మహేశ్వర రెడ్డి , సర్వోత్తమ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరుకండి: ఎంపీడీఓ రాణెమ్మ

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ఆగస్టు 14**



సి.బెళగల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ బొంతల మున్నెప్ప, జడ్పిటిసి సభ్యులు సంధ్యగిరిజోన్ సమక్షంలో నిర్వహించే 79వ స్వాతంత్ర్య దినోత్సవ జాతీయ పథకావిస్కరణ కార్యక్రమం నిర్వహించబడునని ఎంపీడీఓ రాణెమ్మ తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, సర్పంచులు, ఉపాధి హామీ పథకం సిబ్బంది తప్పనిసరిగా హాజరు కావలసిందిగా ఎంపీడీఓ తెలిపారు. అలాగే ప్రతి గ్రామంలో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమానంతరం గ్రామసభలు నిర్వహించుకోవాలని ఆమె తెలిపారు.

## గర్భిణీ స్త్రీలు ప్రతినెల వైద్య పరీక్షలు చేయించుకోవాలి: డాక్టర్ సుప్రియ

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్**



ఆగస్టు 14గర్భిణీ స్త్రీలు ప్రతినెల తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని పోలకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సుప్రియ, హనీష్ తెలిపారు. గురువారం పోలకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 30 మంది గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రం వైద్యులు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ప్రతినెల హిమోగ్లోబిన్, బిపి పరీక్షలు నిర్వహించబడునని తెలిపారు. అలాగే పిండం ఎదుగుదల గురించి తెలుసుకోవచ్చని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలు చేయబడునని,హై రిస్క్ కలిగిన కేసులను కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి పంపించడం జరుగుతుందని తెలిపారు.

## పాకిస్తాన్‌లో అపారమైన ఖనిజ సంపద

### దీంతో వ్యాపారంచేయాలని పాక్ తహతహ

### విదేశీ పెట్టుబడుల ఆకర్షణకుప్రత్యేక కార్యాచరణ



ఇస్లామాబాద్:ప్రస్తుతం పాకిస్తాన్ ఆర్థికంగా దివాలా తీసింది. ఇటీవలి ఆపరేషన్ సిందూర్‌తో మరింతగా పతనం అయ్యింది. సింధూజలాల నిలిపివేతతో దిక్కుతోచకుండా ఉంది. కానీ రానున్న రోజుల్లో మాత్రం ఈ దేశం సూపర్ రిచ్ కానుందని పలు నివేదికలు చెబుతున్నాయి. ఎలాగంటే దాదాపు 3 ట్రిలియన్ నుంచి 5 ట్రిలియన్ విలువైన అరుదైన ఖనిజాలు ఈ దేశంలో దాగి ఉన్నాయని భావిస్తున్నారు. ఇప్పుడు ఈ ఖనిజ సంపదను తవ్వి ప్రపంచ దేశాలతో వ్యాపారం చేయడానికి పాకిస్తాన్ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. అమెరికా, చైనా, సౌదీ అరేబియా, యూకే, టర్కీ, యూఏఈ లాంటి దేశాలు ఈ అవకాశం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. పాకిస్తాన్‌లో బొగ్గు, రాగి, బంగారం, ఇనుము, క్రోమైట్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. ఇంకా చెప్పాలంటే, ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఉప్పు గనులు, ఐదో అతిపెద్ద రాగి, బంగారం గనులు ఇక్కడే ఉన్నాయంటా. ఈ ఖనిజాలు బలూచిస్తాన్ భూభాగం నుంచి ఉత్తరాన ఉన్న పర్వత ప్రాంతాలు, పంజాబ్ సారవంతమైన భూములు, సింధ్ భూముల వరకు అన్ని ప్రాంతాల్లో దొరుకుతాయని చెబుతున్నారు. ఇంత సంపద ఉన్నా కూడా ఇప్పటివరకు ఈ గనులను సరిగ్గా వినియోగించలేదు. కానీ, ఇప్పుడు ఈ విషయంలో పెద్ద మార్పు రాబోతోంది. అంతర్జాతీయ పెట్టుబడులను సులభతరం చేయడానికి, ఈ గనుల నిర్వహణను ప్రాంతీయ అధికారం నుంచి కేంద్ర అధికారానికి మార్చాలని పాకిస్తాన్ ప్రభుత్వం భావిస్తోంది. దీనికోసం రాజ్యాంగ సవరణ అవసరం. దానికి సంబంధించిన చట్టం ఇప్పుడు సమీక్షలో ఉంది. ఈ మార్పు వస్తే, విదేశీ కంపెనీలకు బిడ్డింగ్, రెగ్యులేటరీ అనుమతులు, సెక్యూరిటీ క్లియరెన్స్‌లు సులభంగా జరుగుతాయి. అంటే పెట్టుబడులు వేగంగా రానున్నాయని అంచనా వేస్తున్నారు. నివేదికల ప్రకారం రాబోయే ఆరు నుంచి ఎనిమిది నెలల్లో విదేశీ కంపెనీలతో ఒప్పందాలు ఖరారు కానున్నాయి. గిల్గిట్-బల్టిస్తాన్ ప్రాంతంలో ఖనిజాల తవ్వకం హక్కులు పొందే అవకాశం కోసం చైనా ఎదురు చూస్తోంది. చైనా ఇప్పటికే పాకిస్తాన్‌లో అనేక ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెడుతోంది. ఉత్తర బెలూచిస్తాన్, దక్షిణ ఖైబర్ పఖ్తూన్‌ఖ్వాలో మైనింగ్ ప్రాజెక్టులను అభివృద్ధి చేసే హక్కులు పొందవచ్చని అమెరికా భావిస్తోంది. ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా పాకిస్తాన్ ఖనిజ, ఇంధన రంగాలపై ఆసక్తి చూపారని తెలుస్తోంది. రేకో డిక్ రాగి-బంగారం గనులపై సౌదీ అరేబియా దృష్టి సారించింది. ఈ గనులు ప్రపంచంలోనే అత్యుత్తమ రాగి, బంగారం నిక్షేపాలలో ఒకటిగా పరిగణించ బడతాయి. సౌదీతో చర్చలు దాదాపు చివరి దశలో ఉన్నాయని అంటున్నారు. పాకిస్తాన్ ఇప్పుడు అమెరికా, యూకే, చైనా, సౌదీ అరేబియా, టర్కీ, యూఏఈ లాంటి దేశాల నుంచి వచ్చే పెట్టుబడిదారులతో డీల్స్ కుదుర్చుకుంటోంది. వీటి కోసం ప్రభుత్వం ఒక సులభమైన వన్-స్టాప్ సొల్యూషన్ సిస్టమ్‌ను తీసుకొస్తోంది. తద్వారా పెట్టుబడిదారులకు అన్ని అనుమతులు, సౌకర్యాలు ఒకే చోట దొరుకుతాయి. ఈ ఖనిజ సంపద పాకిస్థాన్ దేశ ఆర్థిక వ్యవస్థను మార్చగల సామర్థ్యం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఈ గనులు సరిగ్గా వినియోగించబడితే ఉద్యోగాలు, ఆదాయం, ఆర్థిక అభివృద్ధి వంటి అనేక ప్రయోజనాలు లభిస్తాయి. అప్పుడు ఏకంగా పాక్ గతి మారుతుందని, ఆర్థికంగా బలపడుతుందని అంచనా వేస్తున్నారు.

## 16ననే శ్రీకృష్ణాష్టమి పర్వదినం పండితుల నిర్ణయం



తిరుమల: శ్రీ కృష్ణజన్మాష్టమి ఎప్పుడు జరుపుకోవాలి.. ఆగష్టు 15 శుక్రవారమా - లేక ఆగష్టు 16 శనివారమా అన్నచర్చ ఇప్పుడు మళ్లీ మొదలయ్యింది. అష్టమి తిథి ఎప్పటి నుంచి ఎప్పటి వరకూ ఉంది శ్రీ కృష్ణ జన్మాష్టమి..ఎప్పుడు జరుపుకోవాలి!.. పండితులు ఏమంటున్నానే విషయంలో కూడా సందిగ్దం ఉంది. అయితే పండుగలన్నీ తిథులను పరిగణలోకి తీసుకునే నిర్ణయిస్తారు. ఏ రోజు సూర్యోదయానికి తిథి ఉంటే ఆ రోజునే పరిగణలోకి తీసుకుంటారు...అయితే కొన్ని పండుగల విషయంలో రోజంతా తిథి ఉండడం ప్రధానంగా భావిస్తారు. ఈ సారి కృష్ణాష్టమి విషయంలో ఆగష్టు 16 శనివారమే పండుగ అని పండితులు నిర్ణయించారు. అయితే ఆరోజు సూర్యోదయం తర్వాత అష్టమి తిథి వచ్చింది. హిందూ క్యాలెండర్ ప్రకారం కృష్ణాష్టమి తిథి ఆగస్టు 15 రాత్రి 11:49 గంటలకు ప్రారంభమై, ఆగస్టు 16 రాత్రి 09:34 గంటలకు ముగుస్తుంది. దీంతో ఈ ఏడాది ఆగస్టు 16వ తేదీన కృష్ణ జన్మాష్టమిని జరుపు కోనున్నారు. సాధారణంగా జన్మతిథి జరుపుకున్నప్పుడు సూర్యోదయానికి తిథి ఉండేలా చూసుకుంటారు. నక్షత్రం ఓ రోజు అటు ఇటుగా ఉన్నప్పటికీ తిథిని మాత్రమే పరిగణలోకి తీసుకుంటారు. అందుకే ఆగష్టు 16 శుక్రవారం సూర్యోదయం సమయంలో అష్టమి తిథి ఉండడంతో ఆ రోజే కృష్ణాష్టమి అని పండితులు నిర్ణయించారు. శ్రావణమాసంలో అమావాస్య ముందువచ్చే అష్టమి రోజు అర్ధరాత్రి జన్మించిన చిన్ని కృష్ణుడు..మర్నాడు సూర్యోదయానికి గోకులంలో నందుడి ఇంట్లో యశోధ దగ్గరకు చేరుకున్నాడు. ఈ తిథి ఆధారంగానే కృష్ణాష్టమిని జరుపుకుంటారు.

# ఎమ్మిగనూరు నుండి కమ్మలదిన్నె వరకు 12 కిలోమీటర్ల రోడ్డును వెయ్యకపోతే ఎమ్మెల్యేల ఇండ్లను ముట్టడిస్తాం- సిపిఎం

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మినూరు ఆగస్టు 14 గురువారం ఎమ్మెల్యే నాగేశ్వర్రెడ్డిని నిలదీసిన సిపిఎం నాయకులు.
ఫోటో: రాస్తారోకోను నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు కార్యకర్తలు
ఫోటో: ఎమ్మెల్యే బివి వాహనంపై మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ హామీ ఇస్తున్న ఎమ్మెల్యే బివిఎమ్మిగనూరు : ఆగస్టు 14




ఎమ్మిగనూరు నుండి కమ్మలదిన్నె వరకు 12 కిలోమీటర్ల రోడ్డును తక్షణం వెయ్యకపోతే ఎమ్మెల్యేల ఇండ్లను ముట్టడిస్తాం. సిపిఎం జిల్లా కార్యదర్శి డి. గౌస్ దేశాయ్ హెచ్చరించారు. గురువారం ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ కమిటి దగ్గర ఎమ్మిగనూరు నుండి కమ్మలదిన్నె వరకు 12 కిలోమీటర్లు తక్షణమే వేయాలని కోరుతూ సిపిఎం ఎమ్మిగనూరు పెద్దకడబూరు ప్రాంతీయ కమిటీల ఆధ్వర్యంలో రాస్తారోకో పెద్ద ఎత్తున నిర్వహించారు. నాలుగు ప్రాంతాల్లో గంటసేపు ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈ సందర్భంగా సిపిఎం ఎమ్మిగనూరు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి సి గోవిందు అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ మాట్లాడుతూ ఎమ్మిగనూరు నుండి కమ్మలదిన్నె వరకు 12 కిలోమీటర్లు ఉన్నదని, ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు వేసిన రోడ్డేనని ఆ తరువాత అధికారంలోకి టీడీపీ, వైసీపీ ప్రభుత్వాలు గాని ఈ ప్రాంతం నుండి ఎన్నికైన ప్రజాజప్రతినిధులు గాని పట్టించుకున్న పరిస్థితి లేదని ఆయన విమర్శించాడు. కనీసం అటువైపు కన్నెత్తని కూడా చూడకుండా ఉండే ప్రజాప్రతితులు ఈ ప్రాంతంలో ఎన్నిక కావడం ఈ ప్రాంత ప్రజల దౌర్భాగ్యమనీ ఆయన ఘాటుగా విమర్శించారు. గత 15 సంవత్సరాల నుండి ఈ ప్రాంతంలో ప్రజలు ప్రయాణం చేయడానికి అనేక అవస్థలు పడుతున్న వారి గోడు వినే నాథుడే లేదని, అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నప్పటికీ ప్రయోజనం లేకపోయిందని ఇలాంటి అధికారులు, ఏ మాత్రం చలనం లేని ప్రజాప్రతినిధులు ఉండడం ఈ ప్రాంతంలో ప్రజలు చేసుకున్న పాపమని ఆయన తెలిపారు. 12 కిలోమీటర్ల ప్రయాణం చేయాలంటే కనీసం గంట అవుతుందని, గర్భవతులు వృద్ధులు ఈ రోడ్డు పై ప్రయాణం చేయాలంటే భయపడే పరిస్థితి ఉన్నదని, అనారోగ్యాలకు పాలవుతామనీ అటు పెద్దకడబురు ఇటు మంత్రాలయం వైపు వెళ్లి వస్తున్నారు అని ఆయన తెలిపారు. వర్షాకాలం వస్తే మోటార్ బైకులు పోవాలన్నా సాధ్యం కాని పరిస్థితి ఉన్నదని తెలిపారు. రైతులు తమ పంట పొలాలకు కావాల్సిన ఎరువులు గాని పండించిన పంటను కానీ తీసుకొని వెళ్లే పరిస్థితి లేదని ఆయన విమర్శించారు. రెండు నియోజకవర్గాల మధ్య ఈ రోడ్డు ఉండడంతో నాకెందుకులే అని ఇద్దరు ప్రజాప్రతినిధులు పట్టించుకోకుండా వదిలేయడం దుర్మార్గమని ఆయన ఘాటుగా విమర్శించారు ఎన్నికల సందర్భంగా వాగ్దానాల మీద వాగ్దానాలు చేసిన ప్రజాప్రతినిధులు గెలిచి అధికారం చేపట్టిన వ్యక్తి తాను ఎన్నికల్లో ఖర్చు పెట్టిన పెట్టుబడిని రాబట్టుకునే పనిలో మునిగిపోయాడని, మేము అధికారంలో లేముకదా అని ఇంటిలో కూర్చొని ఉన్నాదని విమర్శించాడు. రోడ్లు వెయ్యడం కోసం నిధులు వచ్చాయని పత్రికా ప్రకటనలు చేయడం తప్పా ఆచారణలో ఖర్చు పెట్టింది సూన్యం అని ఆయన విమర్శించాడు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రోడ్డు వేయడానికి పునుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రాస్తా రోకో చేస్తున్న సందర్భంగా అటువైపు వచ్చిన ఎమ్మిగనూరు శాసనసభ్యులు జయ నాగేశ్వర్ రెడ్డిని సిపిఎం నాయకులు కార్యకర్తలు అడ్డుకునీ సమాధానం చెప్పాలని నిలదీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తక్షణమే రోడ్డు వేయడం కోసం ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాధాకృష్ణ పెద్దకడుబూరు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి ఈ తిక్కన్న మాట్లాడుతూ ఎమ్మెల్యే ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే భవిష్యత్తులో పెద్దఎత్తున ఉద్యమాన్నిచే పడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్దకడబూరు కెవిపిఎస్ మండల కార్యదర్శి దేవదాసు, సిఐటియు నాయకులు బసవరాజు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు శ్రీనివాసులు, డివైఎఫ్ఐ నాయకులు రాజేంద్ర, ఎమ్మిగనూరు రైతు సంఘం నాయకులు లక్ష్మీనరసయ్య, అబ్దుల్లా, నరసింహులు, సిపిఎం నాయకులు రమేష్, తిమ్మప్ప, వలి, కెవిపిఎస్ నాయకులు సుమాల అంతోని, గుంటప్ప పాల్గొన్నారు.

# వైసీపీ నుంచి తెలుగుదేశంలోకి భారీగా చేరికలు

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్**



ఆగస్టు 14 రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చూసి వైఎస్ఆర్సిపి నుంచి తెలుగుదేశం పార్టీలోకి చేరుతున్నట్టు ముడుమాల వైఎస్ఆర్సిపి నాయకులు, ఇండియన్ గ్యాస్ ప్రొప్రైటర్ జగదీష్ రెడ్డి అన్నారు. గురువారం సింగిల్ విండో డైరెక్టర్ ఆర్.పౌలు ఆధ్వర్యంలో బయల్దేరి కెడిసిసి బ్యాంకు చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, కోడుమూరు శాసనసభ్యులు దస్తగిరి సమక్షంలో దాదాపు 150 మంది వైయస్సార్సీపి కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వీరిని కేడీసీసీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేడీసీసీ బ్యాంకు చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చూసి వైఎస్ఆర్సిపి నాయకులు భారీ స్థాయిలో తెలుగుదేశం పార్టీలోకి చేరడం శుభ పరిణామమని తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు పార్టీలోని ప్రతి ఒక్కరు క్రమశిక్షణ కు అనుకూలంగా నడుచుకోవాలని, గ్రామాల అభివృద్ధి కి ప్రతి ఒక్కరు పాటుపడాలని, తెలుగుదేశం పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని తెలిపారు.కడప జిల్లాలోనేడు పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ
ఎన్నికలో
చిరస్మరణీయ విజయాన్ని తెలుగుదేశం పార్టీ అందుకుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు , సింగిల్ విండో డైరెక్టర్ ఆర్.పౌలు, జగదీశ్వర్ రెడ్డి,బజారి, ఎం.భాస్కర్, పోలకల్ అమర్నాథ్,ఫీల్డ్ అసిస్టెంట్ ఆనంద్ రాజు, భారీ సంఖ్యలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# శ్రీ శక్తి మహిళలకు ఉచిత బస్సు పథకం వల్ల నష్టం

**కర్నూలు జిల్లా ప్రతినిధి**




ఎమ్మిగనూరు ఆగస్టు 14 గురువారం ఆటో కార్మికులను ప్రభుత్వము నిర్లక్ష్యం చేస్తే కుటుంబ సభ్యులతో ఆందోళన చేస్తాం ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి కే ప్రభాకర్ ఏపీ ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆటో కార్మికులకు నెలకు 12 వేల రూపాయలు అందించాలని 20 24 డ్యాష్ 20 25 ఈ రెండు సంవత్సరాలకు ఆటో డ్రైవర్లకు వాహన మిత్ర పథకం కింద 30000 వేల రూపాయలు ఇవ్వాలని ఏపీ ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి కే ప్రభాకర్ సిఐటియు మండల కార్యదర్శి బి రాముడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ రాష్ట్ర కూటమి ప్రభుత్వం శ్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఆగస్టు 15 నుండి ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని గౌరవనీయులు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారు ప్రకటించారు అదే సందర్భంలో గ్రామీణ ప్రాంతంలో చదువుకున్న నిరుద్యోగులు ఉద్యోగాలు లేక అప్పులు తెచ్చి ఫైనాన్స్ ద్వారా ఆటోలు తెచ్చుకొని జీవన పోరాటం చేస్తున్నారని వీరి గురించి కూటమి ప్రభుత్వం ఎందుకు అలా ఆలోచించడం లేద నీ ప్రశ్నించారు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు కూడా జీవనం చేయుటకు నెలకు 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని సిఐటియు నాయకులు ప్రభుత్వాన్ని కోరారు సీఎం గారు ఆటో డ్రైవర్లకు ఆదుకుంటాం సహాయం చేస్తాం ప్రకటన చేస్తూ కమిటీ వేయడం జరిగిందని చెప్పడం సరైంది కాదన్నారు ఆటో కార్మికులను ఆదుకునే విధంగా ప్రభుత్వం ఆలోచించాలని కోరారు పెండింగ్లో ఉన్న వాహన మిత్ర రెండు సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్నాయని కాబట్టి వాటిని విడుదల చేయాలని కోరారు అలాగే ఆటో కార్మికులకు 50 సంవత్సరాలు ఉన్నవారికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ డిమాండ్ల పత్రం ఇన్చార్జి తాసిల్దార్ కి వివరణ ఇవ్వడం జరిగింది ఈ ధర్నా కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు ఎన్. నబి రసూల్ కే సబీర్ కే యాసీన్ బి సోమేశ్వర నాయుడు అశోక్ నాయుడు నల్లారెడ్డి ఎం గిరిబాబు సిఐటియు నాయకులు పి రాజు మహబూబ్ బాషా హుస్సేన్ పీరా అన్వర్ భాష ఉసేని ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు

# అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ప్రభుత్వం పెట్టుబడి సాయం విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు ఆగస్టు 14 గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మంత్రాలయం రోడ్డు, ముగతి సర్కిల్ నుంచి సోమప్ప సర్కిల్ వరకు ట్రాక్టర్లుతో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారికి రైతులు భారీ గజమాలతో సత్కరించారు. అనంతరం సీఎం నారా చంద్రబాబు నాయుడు గారు మరియు నారా లోకేష్ గారి చిత్రపటాలకు వడ్ల గింజల (గోధుమల) తో అభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ బీజేపీ కో కన్వీనర్ తొగట నర్సింహులు జనసేన ఇంఛార్జ్ రేఖాగౌడ్ మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువకులు, రైతులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# డా. బాబాసాహెబ్ అంబేద్కర్ గారి బాటలో నడుస్తూ



బాబు జగ్జీవన్ రామ్ గారి కళలు కన్నా ఆశయ సాధనలోముందుకు సాగుతూ అన్న ఎన్టీఆర్ గారు చెప్పినట్లు సమాజమే దేవాలయముగాభావించి ముందుకు సాగుతున్నఎమ్మిగనూరు నియోజకవర్గ దళితజాతి ముద్దుబిడ్డరైతు బాంధవుడు పక్షుల ప్రేమికుడు అన్న దేవదాస్ గారికి ఎమ్మిగనూరు ప్రాథమిక వ్యవసాయ సొసైటీ బ్యాంక్ డైరెక్టర్ గా ప్రమాణా స్వీకారం చేయబోతున్న శుభ తరుణంలో గుడికల్ దేవదాసు అన్న గారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. చేపట్టిన వృత్తిలో ఉన్నత శిఖరాలను అధిరోహించి డైరెక్టర్ పదవికి వన్నె తీసుకురావాలని ఆశించడం జరిగింది.. పందికోన ఈరన్న తెలుగుదేశం పార్టీ నాయకులుమరియు వాల్మీకి గిడ్డయ్య తెలుగుదేశం పార్టీ నాయకులు

# ఇస్కాల గ్రామంలో భవనాసి వాగు ఉద్రివత పెరగటం వలన భవనాసి వాగు ప్రకాల ఉన్న పొలాలు నీటి ప్రవాహానికి బారి పంట నష్టం కలిగిస్తుంది

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు ఆగస్టు 14 గురువారం దీనికి పరిష్కారం శ్రీ శ్రీ నందీశ్వర స్వామి ఆలయం ముందు భవనశిలో బిర్జ్ కటించమని ఇస్కాల ప్రజలు కానీ ఎవరు స్వందించలేదు
అందుకే మన ఆపద్బాంధవ గ్రూప్ లో వీడియో పెట్టడం జరిగింది ఎవరైనా మా వినాపని చర్య తీసుకోవాలని అధికారులను ప్రదయ పడుతునము కృతజ్ఞతలు జైహింద్

# సి.బెళగల్ కు బస్ సర్వీస్ ను పునరుద్ధరించాలి: ప్రిన్సిపాల్ వంశీ మోహన్

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్**

సి.బెళగల్ మోడల్ స్కూల్ నుండి సాయంత్రం నాలుగు గంటలకు బయలుదేరుతున్న బస్ సర్వీసును పునరుద్ధరించాలని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వంశీ మోహన్ రావు ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ కు లేఖ రాశారు. నెల రోజుల నుండి సాయంత్రం రావలసిన విద్యార్థుల బస్సు రావడంలేదని, సాయంత్రం సమయంలో విద్యార్థులు ఇళ్లకు చేరుకోవడానికి ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించడం వలన చాలా అవస్థలు ఎదుర్కొంటున్నారని, విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సి.బెళగల్ ఏపీ మోడల్ స్కూల్ నుండి సాయంత్రం నాలుగు గంటలకు బయలుదేరే స్కూల్ సర్వీస్ బస్సును తిరిగి పునరుద్ధరించాలని కోరారు.

# సీఐ ని బదిలి చేసి చర్యలు తీసుకోవాలి.

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు ఆగస్టు 14 గురువారం పట్టణంలో ఒక భూ తగాదా విషయం లో మునీర్ అనే వ్యక్తి పై పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి ట్రాక్టర్ను సీజ్ చేశారు. కేసు విచారణలో కోర్టు ఇచ్చిన కాగితాల ఆధారంగా సమాచార హక్కు చట్టం ద్వారా తెప్పించుకొన్న సమాచారాన్ని బట్టి మునీర్ పై పెట్టిన కేసు తప్పుడు కేసు అని ఇందులో పోలీసు అధికారుల పాత్ర ఉందని దీనిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని జిల్లా ఎస్పీని కోరడమైనది. దీనిపై విచారణ నివేదిక పంపాలని ఎమ్మిగనూరు పట్టణ సీఐని ఆదేశించగా... సీఐ శ్రీనివాసులు బాధితుడు చూపించిన రికార్డు ఎవిడెన్స్ పై వివరణ ఇవ్వకుండా... పిటీషనర్ నా చేతిలో బొమ్మ అని ఇటువంటి వారిని ముందుంచి నేను పోలీసు శాఖ, ఇతర శాఖల అధికారులు పై ఫిర్యాదులు పంపుతానని పోలీసుశాఖకు, ఇతర శాఖలకు, ప్రత్యేకించి ఒక పార్టీకి నాతో తలనొప్పి గా మారిందని, ఇందుకు నా పై పోలీసుశాఖ ప్రత్యామ్నాయ మార్గం వెతకకపోతే పోలీసు ప్రతిష్ట దెబ్బతింటుందని జిల్లా ఎస్పీకి తెలపడం జరిగింది. ఒక రాజకీయ పార్టీ/నాయకుడు గురించి సీఐ బాధపడి ఎస్పీకి నివేదిక పంపడాన్ని ఉన్నతాధికారులు తీవ్రంగా పరిగణించాలి. నాపై సీఐ చేసిన ఆరోపణల పై ఉన్నతస్థాయి అధికారితో దర్యాప్తు జరిపించాలి. నాపై సీఐ శ్రీనివాసులు చేసిన ఆరోపణలు ఒక నాయకుడి కోసం చేసినవని దీనిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని నేను ఫిర్యాదు చేశాను. ప్రజాజీవనంలో, నా రాజకీయ వ్యవహారంలో నేను ఏ నాడు ఏ ఒక్క తప్పు చేయలేదు. అటువంటి నాపై సీఐ శ్రీనివాసులు తప్పుడు ఆరోపణలతో జిల్లా ఎస్పీకి నివేదిక పంపితే... ఇక సామాన్యుడి సంగతి ఏమిటి? తను ఒక రాజకీయ పార్టీకో/ నాయకుడికో అనుకూలంగా పని చేస్తున్నట్టు సీఐ శ్రీనివాసులు తన నివేదికలో ఒప్పుకున్నాడు కాబట్టి సీఐని తక్షణం బదిలీ చేసి విచారణ చేపట్టి ఆయన పై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీని కోరుతున్నాను. కోనేరు నాగేంద్ర ప్రసాద్.

# నీటి నిల్వ నుండి మొక్కజొన్న కాపాడుకొండి



**ఉత్తేజిత ప్రతినిధి.. నందికొట్కూరు ఆగస్టు 14.**

అధిక అకాల వర్షాలు పడడం వల్ల ఈ వర్షాలకు క్రాఫ్ మీద ఫీల్డ్ డయాగ్నొస్టిక్ విజిట్ కోసం ప్రధాన శాస్త్రవేత్త పి. సుజాత,ఏరువాక కేంద్రం కర్నూలు జిల్లా , నందికొట్కూరు వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం గిరీష్ , మండల వ్యవసాయ అధికారి నందికొట్కూరు పి షేక్ షావలి, దామ గట్ల మరియు అల్లూరు గ్రామాల రైతు సేవ కేంద్రం యొక్క సిబ్బంది మరియు రైతు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు మాట్లాడుతూ మొక్కజొన్న పంటలో అధిక నీటి నిల్వ నుంచి పంటను ఏ విధంగా కాపాడుకోవాలని శాస్త్రవేత్తలు వివరించడం జరిగింది. జ్ఞానో యూరియాను 4 మిల్లీలీటర్లు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాల్సిందిగా తెలియజేసినారు దీనితో పాటు 5 నుంచి 10 గ్రాములు పొటాషియం నైట్రేట్ ను కూడా కలుపుకొని చేసుకోవాల్సిందిగా రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దామగట్ల అల్లూరు గ్రామ రైతులు సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరులో రైతు సంబరం..!

**ఉత్తేజిత ప్రతినిధి..**

రైతులకు ప్రభుత్వం పెట్టుబడి సాయం విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మిగనూరులో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ముగతి సర్కిల్ నుంచి సోమప్ప సర్కిల్ వరకు ట్రాక్టర్లు, ఎద్దుల బండ్లతో ర్యాలీ చేపట్టారు.



ఉత్తేజిత దినపత్రిక



# ఇండస్ట్రీని షేక్ చేసిన చైనీస్ 'డీప్‌సీక్'..

## ఇండియాలోనూ సొంత ఏఐ మోడల్.. కేంద్ర మంత్రి కీలక ప్రకటన!



చైనాకు చెందిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్టార్టప్ డీప్‌సీక్.. ఏఐ ఇండస్ట్రీని షేక్ చేసిన సంగతి తెలిసిందే. యాపిల్ యాప్ స్టోర్, గూగుల్ ప్లే స్టోర్ డౌన్‌లోడ్స్‌లో నం.1 గా నిలిచింది. చాట్‌జీపీటీ కంటే తక్కువ వ్యయంతో ఆర్1 మోడల్ తీసుకురాగా.. ఇది మంచి పనితీరు కనబరుస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఇండియాలోనూ ఏఐ మోడల్‌పై కేంద్ర మంత్రి కీలక ప్రకటన చేశారు.

చైనీస్ ఏఐ స్టార్టప్ డీప్‌సీక్ పేరు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా మారుమోగుతోంది. డీప్‌సీక్ ఇటీవల ఆర్1 పేరిట ఏఐ మోడల్ తీసుకురాగా.. అమెరికా టెక్ ఇండస్ట్రీని షేక్ చేసేసింది. నిన్న కాక మొన్న అమెరికా టెక్ స్టాక్స్ కుదేలయ్యాయి. చిప్ మేకర్, ఏఐ ఆధారిత కంపెనీ ఎన్విడియా స్టాక్ ఏకంగా 17 శాతం పడిపోగా.. మార్కెట్ విలువ ఏకంగా రూ. 51 లక్షల కోట్లకుపైగా పతనమైంది. ఇండియాలోని ఏఐపై పనిచేసే పలు స్టాక్స్ కూడా 20 శాతం వరకు పడిపోయినవి ఉన్నాయి. అతి తక్కువ ఖర్చుతో రూపొందించిన డీప్‌సీక్ ఆర్1 మోడల్.. అమెరికా ఓపెన్‌ఏఐకి చెందిన చాట్‌జీపీటీతో సమానంగా ఫలితాలు ఇస్తోంది. దీంతోనే ప్రపంచ దృష్టిని ఆకర్షించింది.

ఒకప్పుడు ఆర్టిఫిషియల్ రంగంలో ఓపెన్‌ఏఐ చాట్‌జీపీటీ సంచలనం కాగా.. ఇప్పుడు డీప్‌సీక్ ఆర్1 మోడల్ సంచలనంగా మారింది. చాట్‌జీపీటీ తర్వాత గూగుల్, మెటా, మైక్రోసాఫ్ట్, అమెజాన్ వంటి పెద్ద పెద్ద కంపెనీలు ఏఐలోకి ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. దీంతో ఇప్పటివరకు ఈ రంగంలో అమెరికానే ఆధిపత్యం చెలాయిస్తూ వస్తుండగా.. ఒక్కసారిగా వచ్చి సంచలనం సృష్టించింది చైనా డీప్‌సీక్. ఇతర ఏఐ మోడల్స్ సబ్‌స్క్రిప్షన్ ఛార్జీలు వసూలు చేస్తుండగా.. డీప్‌సీక్ దీనికి భిన్నంగా ఫ్రీగా అందిస్తుంది. ఈ క్రమంలోనే గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్‌లో డౌన్‌లోడ్స్‌లో సరికొత్త రికార్డులు సృష్టిస్తూ దూసుకెళ్తోంది.

అయితే.. ఏఐ రంగంలో అమెరికా, చైనా దూకుడు ప్రదర్శిస్తుండగా భారత్ నుంచి ఎప్పుడు సొంత ఏఐ మోడల్ వస్తుందన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ క్రమంలోనే కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ దీనిపై కీలక ప్రకటన చేశారు. ఏఐ విషయంలో.. అమెరికా, చైనా మధ్య ఆధిపత్య పోరు నడుస్తున్న తరుణంలో స్పందించిన ఆయన.. 'రానున్న కొద్ది నెలల్లో భారత్ సొంత జెనరేటివ్ ఏఐ మోడల్‌ను అభివృద్ధి చేసుకోబోతుందని' వెల్లడించారు. ఉత్కర్ష్ ఒడిశా కాంక్లేవ్‌లో ఆయన ఇలా ప్రకటన చేశారు. మన దేశ అవసరాల్ని దృష్టిలో పెట్టుకొని ఈ ఏఐ మోడల్‌ను తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు కేంద్ర మంత్రి.

పూర్తిగా ఇండియా ఏఐ కంప్యూటర్ సామర్థ్యంతోనే కొత్త ఏఐ మోడల్ రూపొందనుందని తెలిపారు. మన దేశ భాషా, సాంస్కృతిక వైవిధ్యాన్ని దృష్టిలో పెట్టుకొని.. చాలా తక్కువ ఖర్చుతోనే భారత్ ఏఐ మోడల్ రూపొందిస్తుందని అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. భారతదేశ అవసరాల కోసం అభివృద్ధి చేయనున్న ఈ లార్జ్ లాంగ్వేజ్ మోడల్ డెవలప్‌మెంట్ కోసం దాదాపు 19 వేల అవసరం పడతాయన్నారు. దీంట్లో 15 వేల లు హై ఎండ్‌వి అన్నారు. ఇప్పటివరకు ఆరుగురు డెవలపర్స్‌ను తాము గుర్తించామని.. రానున్న 8-10 నెలల్లోనే కొత్త ఏఐ మోడల్ రెడీ అయ్యే అవకాశం ఉందని తెలిపారు. అప్పుడు ఏఐ రంగంలో దూసుకెళ్తున్న అమెరికా, చైనా సరసన భారత్ నిలుస్తుందన్నారు.




# యూపీఐ కొత్త రూల్.. ఫిబ్రవరి 1 నుంచి ఈ పేమెంట్లు చేయలేరు.. డబ్బులు పంపినా..!

దేశంలో ఇప్పుడు యూపీఐ పేమెంట్లు .. డిజిటల్ పేమెంట్ సిస్టమ్‌ను పూర్తిగా మార్చేసిందన్న సంగతి తెలిసిందే. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తీసుకొచ్చిన యూపీఐ.. ప్రజలకు చెల్లింపుల్ని సులభతరం, వేగవంతం చేయడంలో కీలక పాత్ర పోషించింది. యూపీఐ రూల్స్ తరచుగా మారుతుంటాయి. కొత్త కొత్త ఫీచర్స్ అందుబాటులోకి వస్తుంటాయి. ఇప్పుడు యూపీఐ పేమెంట్స్‌పై కీలక ప్రకటన చేసింది.

యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ అనేది ఇండియాకు చెందిన ఇన్‌స్టంట్ పేమెంట్ సిస్టమ్. దీనిని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 2016లో అభివృద్ధి చేసింది. దీని ద్వారా రెండు బ్యాంక్ అకౌంట్ల మధ్య.. ఒక వ్యక్తి నుంచి మరో వ్యక్తికి, ఒక వ్యక్తి నుంచి మర్చంట్‌కు ట్రాన్సాక్షన్స్ చేయొచ్చు. టీ తాగితే 10 రూపాయల నుంచి కూరగాయలు, ఇతర సామగ్రి కోసంబీ షాపింగ్ ఇలా వేలు, లక్షలు కూడా ఆన్‌లైన్‌లోనే యూపీఐ ద్వారా చేయొచ్చు. అయితే పేమెంట్స్ చేసే వారికి ట్రాన్సాక్షన్ ఐడీ గురించి తెలిసే ఉంటుంది. కొన్ని చోట్ల పేమెంట్ చేసిన సమయంలో ఐడీ చెప్పమని అడుగుతుంటారు. ప్రతి ట్రాన్సాక్షన్‌కు ఈ ఐడీ ఆటోమేటిక్‌గా తయారవుతుంటుంది. ఏ రెండు ఐడీలు సేమ్ ఉండవు.

సాధారణంగా ఈ యూపీఐ ట్రాన్సాక్షన్ ఐడీలు అల్ఫాన్యూమరిక్ అంటే.. అంకెలు, అక్షరాలు మాత్రమే ఉండేలా జనరేట్ అవుతాయి. కొన్ని సందర్భాల్లోనే స్పెషల్ క్యారెక్టర్లు కూడా కలగలిపి ఉన్న ఐడీలు జనరేట్ అవుతుంటాయి. అయితే ఇప్పుడు ఇలాంటి యూపీఐ ట్రాన్సాక్షన్ ఐడీలకు సంబంధించి.. కొత్త రూల్ తీసుకొచ్చింది. ఒక సర్క్యులర్ జారీ చేసింది. ఇకపై ట్రాన్సాక్షన్ ఐడీలో స్పెషల్ క్యారెక్టర్స్ ఉంటే ఆ యూపీఐ ట్రాన్సాక్షన్ ఐడీలను యూపీఐ సెంట్రల్ సిస్టమ్ అనుమతించదని స్పష్టం చేసింది ఎన్‌పీసీఐ. 2025, ఫిబ్రవరి 1 నుంచి ఇది అమల్లోకి వస్తుందని వివరించింది.

ఈ విషయం దృష్టిలో పెట్టుకోవాలని తాజాగా.. యూపీఐ వ్యవస్థలో భాగస్వామ్యం అయిన అన్ని డిజిటల్ పేమెంట్స్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీలకు తెలిపింది. ఇకపై కేవలం అల్ఫాన్యూమరిక్ ట్రాన్సాక్షన్ ఐడీలను మాత్రమే తాము అనుమతిస్తామని.. అదే సమయంలో స్పెషల్ క్యారెక్టర్స్ కలిగి ఉంటే ఆ ట్రాన్సాక్షన్స్ డిక్లైన్ (తిరస్కరణ) అవుతాయని వెల్లడించింది. యూపీఐ పేమెంట్స్ చేసేందుకు ప్రస్తుతం ఎక్కువగా ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం వాడుతున్నప్పటికీ.. ఇంకా చాలానే యాప్స్ ఉంటాయి. క్రెడ్, ఫ్రీఛార్జ్, నవీ, వన్‌కార్డ్, బజాజ్ ఫిన్‌సర్వ్, ధని, బిగ్‌క్యాష్ వీటితో పాటుగా పలు బ్యాంకులు ప్రత్యేకంగా పేమెంట్ యాప్స్ తీసుకొచ్చాయి. వీటన్నింటిలోనూ ఇదే రూల్ వర్తిస్తుంది.

**యూపీఐ ట్రాన్సాక్షన్ ఐడీలను యూపీఐ సెంట్రల్ సిస్టమ్ అనుమతించదని స్పష్టం చేసింది ఎన్‌పీసీఐ. 2025, ఫిబ్రవరి 1 నుంచి ఇది అమల్లోకి వస్తుందని వివరించింది.**

ఇదే సమయంలో కొద్ది మంది మినహా దాదాపు అందరు భాగస్వాములు కొత్త నిబంధనలకు అనుగుణంగా మార్పులు చేసినట్లు పేర్కొంది. ఈ మార్పుతో యూపీఐ యూజర్లకు భద్రత పెరుగుతుందని.. వ్యవస్థ మరింత మెరుగ్గా తయారవుతుందని తెలిపింది. యూపీఐ ట్రాన్సాక్షన్స్ విలువ ప్రతి నెలా పెరుగుతూ పోతున్న సంగతి తెలిసిందే. గతేడాది డిసెంబర్ నెలలో యూపీఐ ట్రాన్సాక్షన్స్ సంఖ్య ఏకంగా 16.73 బిలియన్లకు చేరుకుంది. దానికి ముందటి నెల కంటే ఇది 8 శాతం ఎక్కువ. విలువ పరంగా రూ. 23.25 లక్షల కోట్లకుపైనే ఉంటుంది.

# నెలకు రూ. 10 వేల పొదుపుతోనే సాధ్యం..

మ్యూచువల్ ఫండ్స్‌లో అప్పుడప్పుడు అద్భుతాలు జరుగుతుంటాయి. ఇక్కడ కాంపౌండింగ్ ఎఫెక్ట్‌తో దీర్ఘకాలంలో మంచి రిటర్న్స్ సాధించొచ్చని నిపుణులు చెబుతుంటారు. ఇంకొన్ని సార్లు మాత్రం ఊహించని రీతిలో భారీగా సంపాదించొచ్చు. ఇప్పుడు ఒక స్కీమ్ అదే విధంగా మ్యాజిక్ చేసింది. రూ. 10 వేల సిప్‌ను కొన్నేళ్లలోనే ఏకంగా కోట్లుగా మలిచింది. దీని గురించి తెలుసుకుందాం.

దిగ్గజ మ్యూచువల్ ఫండ్ కంపెనీల్లో ఒకటైన కెనరా రాబెకో ఈక్విటీ హైబ్రిడ్ ఫండ్ స్కీమ్ 32 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఇది ఓపెన్ ఎండెడ్ హైబ్రిడ్ స్కీమ్ అని చెప్పొచ్చు. ఇది ఎక్కువగా ఈక్విటీ అండ్ ఈక్విటీ రిలేటెడ్ ఇన్‌స్ట్రుమెంట్స్‌లో ఇన్వెస్ట్ చేస్తుంది. ఈక్విటీ, డెట్ ఇన్వెస్ట్‌మెంట్లను బ్యాలెన్స్ చేసుకుంటూ పెట్టుబడులు పెడితే.. దీర్ఘకాలంలో మంచి రిటర్న్స్ అందుకునే విధంగా ఈ ఫండ్ తీసుకొచ్చింది.

ఈ కారణంతోనే ఇన్వెస్టర్లకు కచ్చితత్వంతో కూడిన లాభాలు అందించడమే లక్ష్యంగా, ఈక్విటీ, డెట్ ఇలా వైవిధ్యతతో పెట్టుబడులు పెట్టే అవకాశం ఉందని.. తద్వారా రిస్క్ తక్కువగా ఉంటుందని తాజాగా ఫండ్.. ప్రెస్ రిలీజ్‌లో వివరాల్ని వెల్లడించింది.

కెనరా రాబెకో ఈక్విటీ హైబ్రిడ్ ఫండ్ అనేది అగ్రెసివ్ హైబ్రిడ్ ఫండ్. ఈక్విటీల్లో పెట్టుబడుల ద్వారా లాంగ్ రన్‌లో మంచి రాబడి అందించేందుకు ఉద్దేశించింది. 1993, ఫిబ్రవరి 1న ఈ స్కీమ్ లాంఛ్ అయింది. ఇక్కడ పథకానికి కొలమానంగా ఉంది. ఈ ఫండ్ అసెట్స్ అండర్ మేనేజ్‌మెంట్ అంటే నికర ఆస్తుల విలువ 2024, డిసెంబర్ 31 వరకు చూస్తే రూ. 10,747.36 కోట్లుగా ఉంది. ఇక రిటర్న్స్ విషయానికి వస్తే ఈ ఫండ్ గత ఏడాది, మూడేళ్లు, ఐదేళ్ల వ్యవధిలో చూసినట్లయితే సగటున వరుసగా 15.23 శాతం, 11.91 శాతం, 15.53 శాతం చొప్పున ప్రతిఫలం వచ్చింది. ఇదే సమయంలో ఇక్కడ బెంచ్‌మార్క్ క్రిసిల్ హైబ్రిడ్ 35ం65- అగ్రెసివ్ ఇండెక్స్ రిటర్న్స్ వరుసగా 12.69, 11.85, 14.59 శాతంగా ఉంది.

స్కీమ్ లాంఛింగ్ నుంచి చూస్తే ఈ కెనరా రాబెకో ఫండ్ సగటున 11.74 శాతం మేర రిటర్న్స్ అందించింది. అంటే పథకం ప్రారంభించిన సమయంలో ఇందులో ఎవరైనా ఇన్వెస్టర్ రూ .10 వేలు ఇన్వెస్ట్ చేసినట్లయితే ఇప్పుడు అది రూ. 3.46 లక్షలకు చేరేది. అదే సమయంలో ప్రారంభం నుంచి ప్రతి నెలా రూ. 10 వేల చొప్పున సిప్ విధానంలో పెట్టుబడి పెట్టినట్లయితే మొత్తం పెట్టుబడి 2024, డిసెంబర్ 31 వరకు రూ. 38.30 లక్షలు కాగా.. ఇది 13.90 శాతం సగటు రాబడి కింద ఏకంగా రూ. 5.80 కోట్లకు చేరేది.




అంటే 10 వేల చొప్పున సిప్ చేస్తే.. కోట్లల్లో రాబడి వచ్చిందన్నమాట. 1993లో ప్రారంభిస్తే అంటే 32 ఏళ్లలో ఇలా జరిగింది. మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులతో దీర్ఘకాలంలో మంచి రిటర్న్స్ వస్తాయనడానికి ఇదే సాక్ష్యం.

ఓపిక ఉంటేనే మంచి ఫలితాలు అందుకోవచ్చు. ఈ స్కీమ్ ఈక్విటీ పోర్షన్ మేనేజర్లుగా శ్రీదత్తా భండ్వాల్దర్, ఎన్నెట్టే ఫెర్నాండెస్ ఉండగా.. డెట్ పోర్షన్‌కు సంబంధించి అవ్నిశ్ జైన్ ఉన్నారు.

# ఖురాన్‌ను తగులబెట్టిన వ్యక్తి దారుణ హత్య.. ఎక్కడంటే?

క్రిస్టియన్ ఇరాకీ అయిన సాల్వన్ మోమికా.. 2023లో పదేపదే ఖురాన్‌ను తగులబెట్టి ముస్లిం దేశాల్లో తీవ్ర ఆందోళనకు కారణం అయ్యాడు. సమాజంలో మత విద్వేషాలను రెచ్చగొట్టాడనే కేసులో ఈరోజు న్యాయస్థానం తీర్పు కూడా వెలువరించాల్సి ఉంది. కానీ తీర్పు ఇవ్వడానికి కొన్ని గంటల ముందే గుర్తు తెలియని వ్యక్తులు ఆయన ఇంటి వద్దకు వెళ్లి మరీ దారుణ హత్యకు పాల్పడ్డారు. ఈ విషయాన్ని నేరుగా స్వీడన్ పోలీసులే నిర్ధారించారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.

2023లో ఖురాన్‌ను పదే పదే తగులబెట్టి ప్రపంచ ఆగ్రహానికి కారణం అయిన ఇరాకీ క్రిస్టియన్ సాల్వన్ మోమికాను గుర్తు తెలియని వ్యక్తులు బుధవారం రోజు హత్య చేశారు. నేరుగా ఆయన ఇంటి వద్దకే వెళ్లి పలువురు ఆగంతకులు కాల్పులకు తెగబడ్డారు. అయితే సమాజంలో మత విద్వేషాలను రెచ్చగొట్టాడనే కేసులో ఆరోపణలు ఎదుర్కుంటున్న సాల్వన్ కేసులో.. గురువారం రోజు న్యాయస్థానం తీర్పు వెలువరించాల్సి ఉంది. కానీ ఆలోపే ఇతడు చనిపోవడంతో.. స్టాక్ హెూమ్ కోర్టు తీర్పును వాయిదా వేసింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.

ఇరాకీ క్రిస్టియన్ అయిన సాల్వన్ మోమికా.. స్వీడన్‌లోని సోదర్టల్జే ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. అయితే 2023లో అతడు పదే పదే ఖురాన్‌ను తగులబెట్టారు. తీవ్రంగా అగౌరవ పరిచారు. వాటిని వీడియోలుగా తీస్తూ.. సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఖురాన్‌ను తగులబెడుతూ, అపవిత్రం చేస్తూ ఉన్న ఈ వీడియోలు ప్రపంచ వ్యాప్తంగా వైరల్ అయ్యాయి. ఈక్రమంలోనే ముస్లిం దేశాలన్నీ పెద్ద ఎత్తున ఆగ్రహం వ్యక్తం చేశాయి. సాల్వన్ మోమికా చేసిన పని వల్ల అనేక దేశాల్లో అల్లర్లు, అశాంతి చెలరేగగా... ఈయనపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ముఖ్యంగా సాల్వన్ మోమికా సమాజంలో మత విద్వేషాలను రెచ్చగొట్టారంటూ పలువురు కోర్టును ఆశ్రయించగా.. స్టార్ హెూమ్ కోర్టు విచారణ చేపట్టింది. రెండేళ్లుగా విచారణ సాగుతుండగా.. నేడు సాల్వన్ కేసులో తీర్పు వెలవడాల్సి ఉంది. ఇంతలోనే మోమికా హత్యకు గురికావడంతో.. తీర్పును ఫిబ్రవరి 3వ తేదీకి వాయిదా వేసింది న్యాయస్థానం.



అయితే తీర్పుకు కొన్ని గంటల ముందే సోదర్టల్జే నగరంలో కాల్పులు జరుగుతున్నాయని స్వీడన్ పోలీసులకు సమాచారం అందడంతో.. హుటాహుటిన రంగంలోకి దిగారు. అయితే మోమికా నివాసం ఉండే ఇంటి లోపల ఈ కాల్పులు చోటు చేసుకోగా.. పోలీసులు వెళ్లే సరికే ఆయన చనిపోయి రక్తపు మడుగులో పడి ఉన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సాల్వన్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఆపై విషయాన్ని అందరికీ తెలియజేశారు.

# అమెరికా విమాన ప్రమాదం... అంతా 30 సెకన్లలోనే..

అగ్రరాజ్యం అమెరికాలో బుధవారం రాత్రి ఘోర ప్రమాదం చోటుచేసుకుంది..ఆ దేశ రాజధాని వాషింగ్టన్ డీసీలో అధ్యక్ష భవనానికి 5 కి.మీ. దూరంలో ఈ ప్రమాదం జరిగింది. ప్రయాణికులతో వస్తున్న ఓ విమానం, ఆర్మీ హెలికాప్టర్ ఒక దానినొకటి ఢీకొన్నాయి. ఆ తర్వాత వెంటనే పెద్ద ఎత్తున మంటలు చెలరేగి.. సమీపంలో ఉన్న నదిలో కూలిపోయాయి. ఇందుకు సంబంధించి ఇంకా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతుంది.. దీనిపై స్పందించిన ట్రంప్.. ఎదురుగా వెళ్తున్న హెలికాప్టర్ కిందకో, పైకో ఎందుకు వెళ్లలేదంటూ ప్రశ్నించారు

అమెరికా రాజధాని వాషింగ్టన్ డీసీ సమీపంలో ప్రయాణికుల విమానం, హెలికాప్టర్ ఒకదానినొకటి ఢీకొట్టి నదిలో కూలిపోయి. ఈ ఘటనలో ఇప్పటి వరకు 18 మంది మృతదేహాలను వెలికితీశారు. ఇంకా, సహాయక చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. ప్రమాదానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. హెలికాప్టర్, ప్రయాణికుల విమానం ఢీకొట్టిన తర్వాత భారీ శబ్దంతో మంటలు చెలరేగడం వీడియోలో కనిపిస్తోంది. ఈ ప్రమాద కారణాలపై స్పష్టత రావాల్సి ఉంది. అయితే, కేవలం 30 సెకన్లలోనే ఘోరం జరిగిపోయినట్లు అధికారులు భావిస్తున్నారు.

కన్సాస్ నుంచి ప్రయాణికులతో వస్తోన్న పీఎస్‌ఏ విమానం ల్యాండింగ్‌కు కొన్ని నిమిషాల ముందు పైలట్‌ను రోనాల్డ్ రీగన్ విమానాశ్రయంలోని ఎయిర్ ట్రాఫిక్ సిబ్బంది సంప్రదించారు. కొత్తగా నిర్మించిన రన్‌వే 33పై ల్యాండ్ చేయగలరా? అని అడిగారు. అందుకు పైలట్లు సమ్మతి తెలపడంతో కొత్త రన్‌వేపై విమానం ల్యాండింగ్‌కు ఏటీసీ క్లియరెన్స్ ఇచ్చింది.

సరిగ్గా అదే సమయంలో స్కిరోస్కీ హెచ్-60 ఆర్మీ హెలికాప్టర్ ఆ మార్గంలోకి వచ్చింది. దీంతో అప్రమత్తమైన ఏటీసీ అధికారి.. హెలికాప్టర్ పైలట్‌కు సమాచారం ఇచ్చారు. 'మీ ముందు ఓ విమానం వస్తోంది కన్పిస్తుందా?' అని అడిగి.. కొన్ని క్షణాల్లోనే మరో రేడియో సందేశం పంపించారు. ఆ తర్వాత కేవలం 30 సెకన్లలోపే దుర్ఘటన జరిగిపోయింది. ఆ రెండూ ఢీకొన్నట్లు భారీ శబ్దం వినిపించింది. రన్‌వేకు 2400 అడుగుల దూరంలో విమానం నుంచి రేడియో ట్రాన్స్‌పాండర్ డేటా నిలిచిపోయింది. విమానం సరిగ్గా నది మధ్యలో ఉన్నప్పుడే సిగ్నల్స్ ఆగిపోయినట్టు గుర్తించారు. రెండూ ఢీకొట్టిన తర్వాత విమానం రెండు ముక్కలైపోగా... హెలికాప్టర్ కూడా తలకిందులుగా కూలింది.



మరోవైపు, విమాన ప్రమాదంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు.

అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్న ఆయన... సహాయక చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. విమానానికి ఎదురుగా వెళ్తోన్న విమానం కిందకు లేదా పైకి ఎందుకు వెళ్లలేదని ఆయన ఏటీసీని ప్రశ్నించారు. ప్రమాదం చోటుచేసుకున్న గగనతలం ప్రపంచంలోనే అత్యంత భద్రత, నిరంతరం పర్యవేక్షణ ఉండే అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్, క్యాపిటల్‌కు దక్షిణాన కేవలం 5 కి.మీ. దూరంలోనే ఈ ప్రమాదం జరగడం గమనార్హం.

# అమ్మాయిలను ఆకర్షించేందుకు డ్రగ్స్ తీసుకున్నాను..

మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ గురించి ప్రజలకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. 69 ఏళ్ల వయలోనూ ఆరోగ్యంగా ఉంటూ... అనేక అద్భుతమైన ఆలోచనలు చేస్తూ యువతీయువకులు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇంతటి మహోన్నతమైన వ్యక్తి గతంలో గంజాయి, డ్రగ్స్ తీసుకున్నట్లు చెప్పి షాక్ ఇచ్చారు. నమ్మడానికి కాస్త ఆలోచించేలా ఉన్నా.. నిజంగానే తాను అమ్మాయిలను ఆకర్షించేందుకు డ్రగ్స్ తీసుకున్నట్లు చెప్పుకొచ్చారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాల కోసం ప్రత్యేకంగా ఓ పుస్తకాన్నే తీసుకురాబోతున్నారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.

మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ గురించి దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. 69 ఏళ్ల వయసులోనూ ఎంతో ఆరోగ్యంగా ఉండే ఆయన.. అద్భుతమైన ఆలోచనలు చేస్తూ ఎంతో మంది యువతీయువకులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. తన సక్సెస్ సీక్రెట్ మంత్రాలను చెబుతూ.. అప్పుడప్పుడూ కుర్రకారులో ఉత్సాహం నింపే ఈయన తాజాగా అదరిరికీ షాక్ ఇచ్చారు. ముఖ్యంగా తనకు డ్రగ్స్, గంజాయి అలవాట్లు ఉన్నాయని వివరించారు. అలాగే అమ్మాయిలను ఆకర్షించేందుకు పలుమార్లు ఎల్ఎస్‌డీ అనే నిషేధిత డ్రగ్‌ను తీసుకున్నట్లు కూడా చెప్పుకొచ్చారు.

బిల్ గేట్స్.. తన జీవితానికి సంబంధించిన కథను పుస్తకంగా మలిచారు. "సోర్స్ కోడ్" పేరుతో రాబోతున్న ఈ పుస్తకంలో తనకు సంబంధించిన అనేక విషయాలను వెల్లడించారు. ముఖ్యంగా "సోర్స్ కోడ్"ను మొత్తంగా మూడు పుస్తకాలుగా తీసుకు వస్తుండగా.. మొదటిది "సోర్స్ కోడ్ - మై బిగినింగ్" పేరుతో రాబోతుంది. ఇందులో బిల్ గేట్స్ బాల్యం ఉండబోతున్నట్లు సమాచారం. అయితే చిన్నప్పుడు ఆటిజం సమస్యతో బాధ పడిన బిల్ గేట్స్ దాన్నుంచి ఎలా బయట పడ్డాడు, తనను బాగు చేయించడానికి తల్లిదండ్రులు ఎంతగా కష్ట పడ్డారో కూడా ఆయన అందులో వివరించారట.




ముఖ్యంగా స్కూలింగ్ సమయంలో బిల్ గేట్స్ చేసిన చిలిపి పనులు, ఆయన ఆహారపు అలవాట్లను కూడా తెలిపారు. ముఖ్యంగా టీనేజ్‌లో ఉండగా.. తాను అమ్మాయిలను ప్రేమలో పడేయడానికి డ్రగ్స్ కూడా తీసుకున్నట్లు ఈ పుస్తకంలోనే తెలిపారని.. పీపుల్స్ మేగజైన్ వెల్లడించింది. నిషేధిత ఎల్ఎస్‌డీ డ్రగ్‌ను పలుమార్లు రుచి చూసినట్లు కూడా బిల్ గేట్స్ వివరించారు. గంజాయి కూడా వాడినట్లు చెప్పుకొచ్చాడు. కానీ వీటి వల్ల ఏ ఒక్క అమ్మాయి కూడా తనకు దగ్గర కాలేదని.. స్పష్టం చేశారు.

అలాగే తాను మొదటి సారి మద్యం తాగిన క్షణాల గురించి సోర్స్ కోడ్ పుస్తకంలో చెప్పుకొచ్చారు. తన స్నేహితుడు పాల్ తాగమని బలవంతం చేయడంతో తొలిసారి విస్కీ తాగానని.. కానీ అది ఎక్కువై అనారోగ్యానికి గురైనట్లు కూడా వెల్లడించారు. ఇక అప్పటి నుంచి తనకు విస్కీ అంటే నచ్చదని.. ఇప్పటికీ దాని వాసన కూడా చూడలేకపోతున్నానని పేర్కొన్నాడు. ఇవి మాత్రమే కాకుండా చిన్ననాటి స్నేహితుడు ఓ రోడ్డు ప్రమాదంలో చనిపోవడం. తనను ఎంతగానో కలిసి వేసిందని అందులో వివరించారు. తన యవ్వనం వరకు మాత్రమే రాసిన ఈ పుస్తకం ఫిబ్రవరి 4వ తేదీన విడుదల కాబోతుండగా.. ముమ్ముందు రాబోతున్న పుస్తకాల్లో మిగతా విషయాలు చెప్పబోతున్నారు. అందులో ఉద్యోగ జీవితం, మైక్రోసాఫ్ట్ లో ప్రయాణం, మెలిందా గేట్స్ తో వివాహం, దాతృత్వ కార్యక్రమాలు ఉండబోతున్నాయి.

# చంద్రబాబుకు ఇవే ఆఖరి ఎన్నికలు..

## ఇలాగైతే నరకానికే.. వైఎస్ జగన్ సంచలన వ్యాఖ్యలు



ఏపీ: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సీఎం చంద్రబాబుపై సంచలన ఆరోపణలు చేశారు. రాహుల్ గాంధీతో చంద్రబాబు టచ్‌లో ఉన్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ద్వారా రాహుల్ గాంధీతో చంద్రబాబు టచ్‌లో ఉన్నారని.. అందుకే ఏపీపైనా, చంద్రబాబుపైనా కాంగ్రెస్ నేతలు ఒక్క మాట కూడా మాట్లాడటం లేదని జగన్ ఆరోపించారు. చంద్రబాబుకు ఇవే ఆఖరి ఎన్నికలు అని.. ఇప్పుడైనా మార్పు తెచ్చుకోవాలంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాడేపల్లిలో విలేకర్ల సమావేశంలో మాట్లాడిన వైఎస్ జగన్.. పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల విషయాన్ని ప్రస్తావించారు. అలాగే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడుపై సంచలన ఆరోపణలు చేశారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ద్వారా చంద్రబాబు హాట్‌లైన్‌లో కాంగ్రెస్ అధిష్టానంతో టచ్‌లో ఉన్నారంటూ వైఎస్ జగన్ ఆరోపించారు. ఓట్ల చోరీ అంటూ మాట్లాడుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆంధ్రప్రదేశ్ విషయాన్ని ఎందుకు ప్రస్తావించడం లేదని వైఎస్ జగన్ ప్రశ్నించారు. ఏపీలో 2024 ఎన్నికల నాటికి.. ఓట్ల లెక్కింపు సమయానికి 12.5శాతం ఓట్లు పెరిగాయన్న వైఎస్ జగన్.. 48 లక్షల ఓట్లు పెరిగాయని ఇదెలా సాధ్యమైందని ప్రశ్నించారు.

ఏపీ కాంగ్రెస్ ఇంఛార్జి మాణిక్కం ఠాగూర్ చంద్రబాబు గురించి ఒక్క మాట కూడా ఎందుకు మాట్లాడటం లేదని వైఎస్ జగన్ ప్రశ్నించారు. ఏపీలో జరుగుతున్న కుంభకోణాలు వారికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. అమరావతి నిర్మాణం పెద్ద స్కామ్ అంటూ వైఎస్ జగన్ ఆరోపించారు. కాంగ్రెస్ నేతలకు ఇవి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. చంద్రబాబు ప్రభుత్వం అవినీతిని ప్రశ్నించని కాంగ్రెస్ నేతలు.. తన గురించి మాత్రం మాట్లాడటం విడ్డూరంగా ఉందని వైఎస్ జగన్ విమర్శించారు. ఇదే సమయంలో చంద్రబాబును ఉద్దేశించి వైఎస్ జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. "ముఖ్యమంత్రిగా ఉన్నావ్.. నీ జీవితానికి బహుశా ఇవే ఆఖరి ఎన్నికలు కావచ్చు.. రామా, కృష్ణా అని అనుకునే వయసులో.. కనీసం ఆ మాటలు అన్నా అనుకుంటే కాస్త పుణ్యమైనా వస్తుంది. ఈ మాదిరిగా చేసుకుంటూ పోతే నరకానికే పోతావ్. ఇప్పుడైనా కాస్త మార్పు తెచ్చుకో చంద్రబాబూ" అంటూ వైఎస్ జగన్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

మరోవైపు ప్రజలకు మంచి చేశామనే నమ్మకం చంద్రబాబుకు ఉంటే.. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరిపించాలని వైఎస్ జగన్ ఛాలెంజ్ చేశారు. ప్రజాస్వామ్యం కూని చేసి ఎన్నికలు నిర్వహించారన్న వైఎస్ జగన్.. బందిపోటు దొంగల మాదిరిగా వ్యవహరించారని తీవ్ర విమర్శలు చేశారు. ప్రజలకు మంచి చేశామనే నమ్మకం చంద్రబాబుకు ఉంటే.. కేంద్ర బలగాల ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరిపించాలని వైఎస్ జగన్ సవాల్ చేశారు. అలాగే పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికలకు సంబంధించి ప్రతి బూత్‌లోని వెబ్ కాస్టింగ్ బయటపెట్టే ధైర్యం ఉందా అంటూ వైఎస్ జగన్ ప్రశ్నించారు.




# పులివెందులలో రీ పోలింగ్

పులివెందుల: జడ్పీటీసీ ఉప ఎన్నికకు సంబంధించి రెండు కేంద్రాల్లో రీపోలింగ్‌కు ఎస్ఈసీ ఆదేశించింది. ఇవాళ రెండు పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ జరుగుతోంది. కడప వైఎస్సార్ జిల్లాలోని పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాలకు మంగళవారం ఉప ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. అయితే, జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ఎన్నికల సంఘానికి కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఫిర్యాదు చేశారు. అటు S.E.Cకి కూడా రీ పోలింగ్ నిర్వహించాలని ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో రెండు కేంద్రాల్లో రీపోలింగ్‌ను.. ఏపీ ఎన్నికల సంఘం నిర్వహిస్తోంది. అచ్చువేల్లి, కొత్తపల్లె గ్రామాల్లోని 3, 14 పోలింగ్ కేంద్రాల్లో.. ఈ రీ పోలింగ్ జరుగుతోంది. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల రీపోలింగ్‌ను వైసీపీ బహిష్కరిస్తున్నట్టు ఎంపీ అవినాష్ రెడ్డి ప్రకటించారు. చంద్రబాబు ప్రభుత్వం ఆపరేషన్ రిగ్గింగ్‌ను చాలా గొప్పగా చేశారని ఆయన మండిపడ్డారు. పులివెందులలో ఒక కొత్త సంస్కృతికి చంద్రబాబు తెరలేపారని.. ఇదే పరిస్థితి భవిష్యత్తులో చాలా చోట్ల చేయవచ్చని అన్నారు.

# శ్రీవారికి బెంగళూరు భక్తుడి భారీ విరాళం..

తిరుమల: తిరుమల శ్రీవారిని దర్శించుకోవడం కోసం తెలుగు రాష్ట్రాలు మాత్రమే కాదు.. ఇతర రాష్ట్రాలు, విదేశాల నుంచి భక్తులు తరలివస్తారు. ఆ స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని కానుకలు సమర్పిస్తారు. తిరుమల శ్రీవారికి భక్తులు వివిధ రూపాల్లో కానుకలు, విరాళాలు అందిస్తారు.. ఆలయంలో హుండీలలో బంగారం, వెండి, విలువైన వస్తువులు వేస్తారు. కొందరు భక్తులు మాత్రం తిరుమల శ్రీవారికి బంగారు ఆభరణాలు, టీటీడీ ట్రస్టులకు విరాళాలను అందిస్తుంటారు. సినీ, రాజకీయ, వ్యాపార రంగాల ప్రముఖులు కూడా ఇలా విరాళాలు ఇచ్చినవారిలో ఉన్నారు. గత వారం రోజులుగా తిరుమల శ్రీవారికి భారీగా విరాళాలు అందుతున్నాయి. తాజాగా మరో భక్తుడు తిరుమల శ్రీవారికి భారీ విరాళాన్ని అందించారు.

టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీవేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు బెంగుళూరుకు చెందిన శ్రీ కల్యాణ్ రామన్ కృష్ణమూర్తి అనే భక్తుడు బుధవారం రూ.కోటి విరాళంగా అందించారు. ఈ మేరకు తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు. దాతను అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి అభినందించారు.. భక్తులకు ఉచితంగా ప్రసాదం అందించే శ్రీవేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.కోటి విరాళం ఇవ్వడం గొప్ప విషయం అన్నారు.

'తిరుమలలోని ఎస్వీ మ్యూజియం అభివృద్ధి పనుల పురోగతిపై టీటీడీ అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి తిరుమలలోని అన్నమయ్య భవన్ లో మంగళవారం సాయంత్రం సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సివిల్, ఎలక్ట్రికల్, ఇంజినీరింగ్ పనులు, మ్యూజియం గైడ్స్, భద్రత, పారిశుద్ధ్యం, ఇతర సౌకర్యాలను ఉన్నత ప్రమాణాలతో తీర్చిదిద్ది ప్రపంచ స్థాయి ఆధునిక మ్యూజియంగా అభివృద్ధి చేయాలని ఆయన సూచించారు. పనులను నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఇన్ ఛార్జ్ చీఫ్ మ్యూజియం ఆఫీసర్ సోమన్నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు' అని టీటీడీ తెలిపింది.

ఈ నూతన విధానం ఆగస్టు 15 నుండి విధిగా అమలు. అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద వివిధ వాహనాల్లో చేరుకునే భక్తులకు మెరుగైన భద్రతా ప్రమాణాలు, అధిక రద్దీ నివారణ, పారదర్శక సేవలు అందించే దృష్ట్యా ఆగస్టు 15వ తారీకు నుండి తిరుమలకు వెళ్లే వాహనాలకు ఫాస్ట్ టాగ్ తప్పనిసరి చేయడం జరిగింది. ఇకపై ఫాస్ట్ టాగ్ లేని వాహనాలను తిరుమలకు అనుమతించడం జరగదు. ఫాస్ట్ టాగ్ లేని వాహనదారుల సౌకర్యార్థం అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద ఐసిఐసిఐ బ్యాంకు వారి సహకారంతో ఫాస్ట్ టాగ్ జారీ కేంద్రం ఏర్పాటు చేయడం కూడా జరిగింది. ఫాస్ట్ టాగ్ లేని వాహన దారులు ఇక్కడ అతి తక్కువ సమయంలో ఫాస్ట్ టాగ్ సౌకర్యాన్ని పొందిన తరువాత మాత్రమే వారి వాహనాలను తిరుమలకు అనుమతిస్తారని మరొకసారి తెలియజేయడమైనది.

# నాలుగు లైన్ల నేషనల్ హైవే..



ఏపీ: జాతీయ రహదారిని నాలుగు లైన్లుగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఒంగోలు నుండి కత్తిపూడి వరకు గల ఈ రహదారిని నాలుగు భాగాలుగా విభజించి, మొదటి దశలో లక్ష్మీపురం-పెడన రోడ్డు విస్తరణకు రూ.4,200 కోట్లు విడుదల చేశారు. కోర్టు కేసుల కారణంగా పశ్చిమ గోదావరి జిల్లాలో రోడ్డు నిర్మాణం ఆలస్యమవుతోంది. త్వరలోనే సమస్యలు పరిష్కరించి పనులు వేగవంతం చేస్తామని అధికారులు తెలిపారు.

బ్రిటీష్ కాలంలో కోస్తా తీరంలో ఉన్న రోడ్డును ఆ తర్వాత నేషనల్ హైవే 216గా విస్తరించారు. రాష్ట్ర విభజన తర్వాత కేంద్రం 2015లో పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. మొత్తం పనులు 2023 నాటికి పూర్తయ్యాయి. ఈ హైవే అందుబాటులోకి రావడంతో ఒంగోలు వైపు నుంచి విశాఖపట్నం, ఒడిశా, కోల్‌కతా వైపు వెళ్లే వాహనాల రాకపోకలు సాఫీగా సాగుతున్నాయి. నేషనల్ హైవే 16కు ప్రత్యామ్నాయంగా ఈ 216 నేషనల్ హైవే ఉపయోగంగా ఉంది. గుంటూరు, విజయవాడ వైపు ఏదైనా ట్రాఫిక్ ఇబ్బందులు ఉంటే ఒంగోలు నుంచి ఈ హైవే 216 వైపు వాహనాలను మళ్లిస్తున్నారు.

ఈ హైవే ప్రకాశం జిల్లా ఒంగోలు సమీపంలో త్రోవగుంట దగ్గర నుంచి కాకినాడ జిల్లా కత్తిపూడి వరకు దాదాపు 250 కిలోమీటర్ల మేర రోడ్డును అభివృద్ధి చేశారు. ఈ నేషనల్ హైవే బాపట్ల, మచిలీపట్నం, నరసాపురం, అమలాపురం, కాకినాడ సబ్ డివిజన్లను కలుపుతూ సాగుతుంది. కోస్తా తీర ప్రాంత ప్రజలకు ఈ హైవే అనుకూలంగా ఉంది. ప్రకాశం జిల్లా ఒంగోలు దగ్గర చెన్నై- కోల్‌తా జాతీయ రహదారికి దగ్గరగా ఉండటంతో వాహనాల రాకపోకలు ఎక్కువయ్యాయి. ఈ క్రమంలో ఈ నేషనల్ హైవే 216నునాలుగు లైన్లుగా అభివృద్ధి చేయాలని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు నిర్ణయించారు.. సర్వే కూడా చేశారు.

ఈ జాతీయ రహదారిని ఒంగోలు నుంచి కత్తిపూడి వరకు నాలుగు భాగాలుగా విభజించారు. ఒంగోలు నుంచి బాపట్ల వరకు ఒక భాగం, బాపట్ల నుంచి పెడన వరకు మరొక భాగం, పెడన నుంచి లక్ష్మీపురం వరకు ఇంకో భాగం, లక్ష్మీపురం నుంచి కత్తిపూడి వరకు చివరి భాగంగా విభజించారు. మొదటి దశలో లక్ష్మీపురం-పెడన రోడ్డు విస్తరణకు రూ.4,200 కోట్లు విడుదల చేశారు. లక్ష్మీపురం-పెడన రోడ్డును అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం డబ్బులు విడుదల చేసింది. భూసేకరణ, రోడ్డు పనులు చేస్తారు.. బ్రిడ్జిల నిర్మాణాలు చేపడతారు. ఈ మేరకు అధికారులు ఈ పనుల కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

పశ్చిమ గోదావరి జిల్లాలో లోసరి నుంచి చించినాడ వరకు రోడ్డు నిర్మాణం ఆలస్యం అవుతోంది. దీనికి సంబంధించిన డీపీఆర్ ఇంకా పెండింగ్‌లో ఉంది. సీతారాంపురం నుండి ఈ రోడ్డును ఏ వైపుకు మళ్లించాలనే దానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. కోర్టు కేసుల కారణంగా పనులు ఆలస్యం అవుతున్నాయి. ప్రస్తుతం చించినాడ మీదుగా 216 జాతీయ రహదారి ఉంది. కోనసీమ జిల్లాలోని దిండి నుంచి సీతారాంపురం వరకు 216 రహదారిని బైపాస్‌గా నిర్మించాలని ప్రతిపాదించారు. ఈ పనుల్లో రాజుల్లంక, రామేశ్వరం మధ్య వంతెన నిర్మాణం కూడా ఉంది. దీని కోసం భూసేకరణ పూర్తయింది. కొత్తగా ప్రతిపాదించిన నాలుగు లైన్ల రోడ్డు ఈ మార్గం గుండా వెళుతుందా లేదా అనే సందేహాలు ఉన్నాయి. ఈ బైపాస్ రోడ్డు కోసం చేస్తున్న భూసేకరణపై ఒక రైతు సుప్రీంకోర్టుకు వెళ్లడంతో భూసేకరణ పూర్తయినా వంతెన, రోడ్డు పనులు ప్రారంభకాలేదట.. అందుకే డీపీఆర్ సిద్ధం కాలేదు అంటున్నారు. కోర్టు కేసు క్లియర్ అయిన వెంటనే వశిష్ఠ వారధితో పాటు రోడ్డు పనులను వేగవంతం చేయాలని అధికారులు ఆలోచిస్తున్నారు.

# రూ.11 లక్షలు కట్టొద్దు, రూ.1.50 లక్షలు కడితే చాలు..




## డ్రోన్‌తో పాటు బ్యాటరీ సెట్‌తో కలిపి మొత్తం ఐదు బ్యాటరీ సెట్లను ఇస్తారు

ఏపీ: దేశంకోసం ప్రాణాలర్పించిన సైనికులు ఇక రైతుల కోసం పనిచేయనున్నారు. 'దేశ సేవ నుంచి పల్లె సేవకు' అనే కొత్త పథకం ద్వారా మాజీ సైనికులకు వ్యవసాయ డ్రోన్లు అందించి ఉపాధి కల్పిస్తారు. శిక్షణతో డ్రోన్ పైలట్లుగా మారి, పురుగు మందులు పిచికారీ చేస్తూ ఆదాయం పొందవచ్చు.

దేశానికి సైనికులుగా సేవలందించిన వారు ఇప్పుడు రైతుల సేవకు సిద్ధమవుతున్నారు. పదవీ విరమణ చేసిన మాజీ సైనికులకు ఉపాధి కల్పించేందుకు మరో కొత్త పథకం ప్రారంభించారు. సైనిక సంక్షేమ శాఖ, కోరమాండల్ ఇంటర్నేషనల్ కలిసి 'దేశ సేవ నుంచి పల్లె సేవకు' అనే పథకాన్ని మొదలుపెట్టాయి. ఈ పథకం ద్వారా మాజీ సైనికులకు వ్యవసాయ డ్రోన్లను అందిస్తారు. ఈ పథకం కింద ఆసక్తి ఉన్న మాజీ సైనికులకు దక్ష అన్‌మ్యాన్డ్ సిస్టమ్స్ వ్యవసాయ డ్రోన్లను ఇస్తుంది. ఒక్కో డ్రోన్ విలువ రూ.11 లక్షల వరకు ఉంటుంది.. కానీ మాజీ సైనికులు మొదట రూ.1.50 లక్షలు చెల్లించి డ్రోన్‌ను పొందవచ్చు. ఇక మిగిలిన డబ్బు ఎలా చెల్లించాలి, రాయితీ ఎంత అనే వివరాలు ఒప్పందంలో ఉంటాయి. డ్రోన్‌కు ఏడాది పాటు గ్యారెంటీగా కూడా ఉంటుంది. డ్రోన్‌తో పాటు బ్యాటరీ సెట్‌తో కలిపి మొత్తం ఐదు బ్యాటరీ సెట్లను ఇస్తారు. ఈ డ్రోన్ ద్వారా రోజుకు 30 ఎకరాల్లో పురుగుల మందును పిచికారీ చేయొచ్చు.

మాజీ సైనికులకు దక్ష అన్ మ్యాన్డ్ సిస్టమ్స్ చిన్న, మధ్య తరహా వ్యవసాయ డ్రోన్‌లను నడపడానికి శిక్షణ ఇస్తుంది. శిక్షణ పొందిన వారికి డీజీసీఏ (డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్) ధ్రువీకరణ పత్రం ఇస్తుంది.. దీని ద్వారా వారు లీగల్ డ్రోన్ పైలట్ అవుతారు. వారి పేరు, లైసెన్స్ వివరాలను డీజీసీఏ వద్ద నమోదు చేస్తారు. సైనిక సంక్షేమ శాఖ ఒక్కొక్కరికీ రూ.80 వేలు భరిస్తుంది. శిక్షణ హైదరాబాద్ లేదా చెన్నైలో జరుగుతుంది. 10 రోజుల పాటూ శిక్షణ పూర్తయిన తర్వాత పురుగు మందులు పిచికారీ చేసే పనిని కోరమాండల్ కంపెనీ ఇస్తుంది. ఈ లైసెన్స్ ఉంటే నిఘా డ్రోన్‌లను కూడా ఆపరేట్ చేయవచ్చు. మాజీ సైనికులకు పురుగు మందులు పిచికారీ చేసేందుకు కోరమాండల్ కంపెనీ ఉపాధి కల్పిస్తుంది. ఇలా ఎకరాకు రూ.400 నుంచి రూ.500 వరకు సంపాదించవచ్చు అంటున్నారు.

ఏపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం మాజీ సైనికుల కోసం ఒక కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఏపీ మాజీ సైనికుల కార్పొరేషన్‌ను రూ.10 కోట్ల కార్పస్ ఫండ్‌తో ఏర్పాటు చేయనున్నారు. "దేశ సేవ నుంచి పల్లె సేవకు" అనే పథకం ద్వారా మాజీ సైనికులకు డ్రోన్లను అందించి, ఉపాధి కల్పిస్తామన్నారు రాష్ట్ర హోం శాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్. ఆర్మీ నుంచి రిటైర్ అయిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగం కోసం చూడకుండా.. ఇలాంటి ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలను ఎంచుకోవాలని సూచించారు రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖ సంచాలకుడు బ్రిగేడియర్ వెంకటరెడ్డి.

# అక్కడ కొరియన్ రెస్టారెంట్లు, సూపర్ మార్కెట్లు..

ఏపీ: కొరియన్ సినిమాలంటే మనలో కొందరికి ఇష్టం.. కొరియన్ ఫుడ్ అంటే ఇంకొందరికి ఇష్టం.. కొరియన్ సినిమాలంటే ఏ ఓటీటీలోనో చూసేయొచ్చు. కానీ కొరియన్ రుచులు టేస్ట్ చేయాలంటే.. అలాగే కొరియన్ స్టైల్ డ్రెస్సులు వంటివి కావాలంటే.. కాస్త ఆలోచించాల్సిందే. కానీ ఏపీలోని ఆ జిల్లావాసులకు మాత్రం ఇబ్బంది లేదు. ఎందుకంటే అక్కడ కొరియన్ రెస్టారెంట్లు, సూపర్ మార్కెట్లు వెలిశాయ్ మరి. అదెక్కడ అనుకుంటున్నారా.. అదే అనంతపురం జిల్లా.. రాయలసీమలోని అనంతపురం జిల్లా పెనుకొండకు వెళ్తే.. కొరియన్ ఫుడ్ టేస్ట్ చేయొచ్చు. అలాగే కొరియన్లకు సంబంధించిన అనేక పదార్థాలు ఇక్కడ కనిపిస్తాయి.

అనంతపురం జిల్లాలో కియా కార్ల పరిశ్రమ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఇక్కడ ఉత్పత్తి కూడా జరుగుతోంది. అయితే కియా పరిశ్రమ కొరియాది కావటంతో ఇందులో కొరియన్లు కూడా ఎక్కువ మంది పనిచేస్తున్నారు. సుమారుగా 400 మంది కొరియన్లు ఇందులో పనిచేస్తున్నారు. వీరంతా కియా ఫ్యాక్టరీ ఎదురుగా ఉన్న టౌన్‌షిప్‌తో పాటుగా పెనుకొండ, గోరంట్ల మండలంలోని పాలసముద్రం ప్రాంతాల్లో నివశిస్తున్నారు. అయితే కొరియన్ల ఆహారానికి మనం తినే తిండికి తేడా ఉంటుంది కదా. అందుకోసమని కొరియన్లకు కావాల్సిన నిత్యావసర సరకులతో ప్రత్యేకంగా సూపర్‌బజార్ ఏర్పాటు చేశారు. అలాగే కొరియావాసుల కోసం ఈ ప్రాంతంలో ప్రత్యేకంగా రెస్టారెంట్లు కూడా వెలిశాయి. వీరి కోసం ప్రత్యేకంగా స్మోకింగ్ జోన్, సెలూన్ కూడా అందుబాటులో ఉన్నాయి.

ఇక కొరియన్లలో ఎక్కువమందికి నాన్ వెజ్ అంటే మక్కువ ఎక్కువ. దీంతో ఇక్కడి రెస్టారెంట్లలో ప్రత్యేకంగా కొరియన్ వంటకాలు కూడా అందుబాటులో ఉన్నాయి. పెనుకొండ శివార్లలో సియోల్ స్టోర్ పేరుతో ఏర్పాటు చేసిన సూపర్ బజార్‌లో కొరియన్ల కోసం ప్రత్యేకంగా దుస్తులు, బియ్యం వంటివి కూడా అందుబాటులో ఉన్నాయి. వారి కోసం కొరియా నుంచే కాకుండా రష్యా, థాయిలాండ్, మయన్మార్ దేశాలకు చెందిన బియ్యం వెరైటీలను ఇక్కడ అందుబాటులో ఉంచారు. మరో ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఈ సియోల్ స్టోర్‌లో కాలిఫోర్నియా ప్రీమియం రకపు బియ్యం ధర తెలిస్తే మనమైతే కళ్లు తేల్చేశాం. ఎందుకంటే ఈ రకం బియ్యం పది కేజీలు రూ.7,500 మరి. ఇక కిమిచి అనే పదార్థం అయితే కేజీ రూ.900. ఎవరైనా కొరియన్ రుచులు టేస్ట్ చేయాలంటే ఇక్కడకు వెళ్లొచ్చు.


# అన్నదాత సుఖీభవ డబ్బులు పడలేదా..

ఏపీ: ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు రూ.7 వేలు జమ చేసింది. ఇంకా డబ్బులు రాని రైతులు ఈ-కేవైసీ, ఆధార్ అనుసంధానం వంటి సమస్యలను సరిదిద్దుకోవడానికి ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. రైతులు టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి లేదా రైతు సేవా కేంద్రంలో సంప్రదించి సమస్యలను పరిష్కరించుకోవచ్చు. రైతులు అర్హత తెలుసుకోవడానికి మన మిత్ర వాట్సాప్ ద్వారా ఆధార్ నంబర్‌ను పంపవచ్చు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్నదాత సుఖీభ పథకాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఒక్కొక్కరికి రూ.7వేలు చొప్పున బ్యాంక్ అకౌంట్‌లలో జమ చేసింది. అయితే అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు కొందరు రైతులకు ఇంకా అందలేదు. ఈ కేవైసీ పూర్తి కాకపోవడం, ఆధార్ అనుసంధానం లేకపోవడం, బ్యాంక్ అకౌంట్‌లు పనిచేయకపోవడం వంటి కారణాలు ఉన్నట్లు గుర్తించారు. ఈ మేరకు డబ్బులు రానివారికి ప్రభుత్వం వారికి మరో అవకాశం ఇచ్చింది.. ఈ సమస్యలు సరిదిద్దుకుంటే అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు అకౌంట్‌లో జమ చేస్తామని ప్రభుత్వం తెలిపింది.

చాలా మంది రైతులు బ్యాంకులో పెద్దగా లావాదేవీలు చేయలేదు.. వారి ఖాతాలు పనిచేయకుండా పోయాయి. వెంటనే బ్యాంకులకు వెళ్లి యాక్టివ్ చేసుకోవాలని సూచిస్తున్నారు. భూమి రికార్డులకు ఆధార్ అనుసంధానం చేయాలని.. సూచించారు. అన్నదాత సుఖీభవ పథకం కింద డబ్బులు రాని రైతులకు ఏవైనా అనుమానాలు ఉంటే.. ఒక టోల్‌ఫ్రీ నంబర్‌ను అందుబాటులోకి తెచ్చింది.

# శ్రీవారికి బంగారు లక్ష్మీ పతకం కానుక..



తిరుమల: శ్రీవారికి ఇశాళ భక్తులు కానుకలు సమర్పించారు. ఈ మేరకు బెంగళూరుకు చెందిన భక్తుడు శ్రీవారికి రూ.25 లక్షల విలువైన వజ్ర వైఢూర్యాలు పొదిగిన బంగారు లక్ష్మీ పతకాన్ని విరాళంగా అందజేశారు. అదేవిధంగా, మరో భక్తుడు అన్నప్రసాద ట్రస్టుకు కోటి రూపాయలు విరాళం ఇచ్చారు. ఆగష్టు 16న గోకులాష్టమి సందర్భంగా గోసంరక్షణ శాలలో గోపూజ నిర్వహించనున్నారు. అమరావతిలోని శ్రీ వేంకటేశ్వర ఆలయంలో ఆగష్టు 19 నుండి 21 వరకు పవిత్రోత్సవాలు జరగనున్నాయి.

భక్తులు వారి ఆర్థిక పరిస్థితికి తగిన విధంగా రూపాయి నుంచి రూ.కోట్ల వరకు ఇస్తుంటారు. టీటీడీ ఆధ్వర్యంలో నడిచే ట్రస్టులకు విరాళాలు ఇస్తుంటారు. ఈ విరాళాలతో భక్తులకు ఉచిత అన్నప్రసాదం, పేదలకు ఉచిత వైద్యం, ఉచిత విద్య వంటి సేవా కార్యక్రమాలు చేపడతారు. కొందరు భక్తులు బంగారం, వెండి, విలువైన వస్తువుల్ని స్వామివారికి అందజేస్తుంటారు. తాజాగా బెంగళూరుకు చెందిన భక్తుడు తిరుమల శ్రీవారికి ఖరీదైన కానుకను అందించారు.

భోగ శ్రీనివాసమూర్తికి అలంకరించేందుకు బెంగుళూరుకు చెందిన శ్రీ కెయం శ్రీనివాసమూర్తి అనే భక్తుడు బుధవారం ఉదయం రూ.25 లక్షలు విలువైన వజ్రం, వైజయంతి పొదిగిన 148 గ్రాముల బంగారు లక్ష్మీ పతకాన్ని విరాళంగా అందించారు. ఈ మేరకు శ్రీవారి ఆలయంలోని రంగనాయకులు మండపంలో టీటీడీ అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరికి ఆభరణాన్ని అందజేశారు. దాతల్ని అడిషనల్ ఈవో అభినందించారు. ఇవాళ బెంగళూరుకు చెందిన మరో భక్తుడు ఎస్వీ అన్నప్రసాద ట్రస్ట్‌కు రూ.కోటి విరాళం అందజేసిన సంగతి తెలిసిందే.

### టిటిడి గోసంరక్షణ శాలలో వార్షిక గోపూజ

'టిటిడి శ్రీ వేంకటేశ్వర గో సంరక్షణ శాలలో ఆగష్టు 16వ తేదీన గోకులాష్టమి సందర్భంగా వార్షిక గోపూజను నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. శనివారం రోజున ఉదయం శ్రీ వేణుగోపాల స్వామి వారికి అభిషేకం తదుపరి వేణుగానం, వేద పఠనం తదితర కార్యక్రమాలు చేపడుతారు. అటు తర్వాత శ్రీ వేణుగోపాల స్వామి సన్నిధిలో గోపూజ, హారతి తదితర కైంకర్యాలు చేపడుతారు. ఈ సందర్భంగా టిటిడి వేద పాఠశాల ద్వారా వేద పఠనం, హింధూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్ట్, దాస సాహిత్య ప్రాజెక్ట్ కళాకారుల ద్వారా పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగనున్నాయి' అని టీటీడీ తెలిపింది.

### ఎస్వీ ఆలయంలో పవిత్రోత్సవాలు

'అమరావతిలోని శ్రీ వేంకటేశ్వర ఆలయంలో ఆగష్టు 19-21వ తేదీ వరకు పవిత్రోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు టిటిడి ఏర్పాట్లు చేపట్టింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని మహా నగరం అమరావతి ( వేంకటపాలెం)లో టిటిడిచే నిర్మింపబడి, కొలువుతీరి వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం నందు ప్రప్రథమంగా లోక కల్యాణార్థం, సర్వలోకహితార్థం శ్రీ వేఖానస భగవచ్ఛాస్త్రరీత్యా పవిత్రోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నారు. ఆగష్టు 18వ తేదీ సాయంత్రం పవిత్రోత్సవాలకు అంకురార్పణం జరుగనుంది. ఉదయం విశ్వక్సేనారాధన, పుణ్యాహవాచనం, ఆచార్య ఋత్విక్ వరణము, సేనాధిపతి ఉత్సవం, మృతస్సంగ్రహణం నిర్వహిస్తారు' అని తెలిపారు.


'ఆగష్టు 19న ఉదయం పంచగవ్యారాధన, అకల్మష హోమం, వాస్తు పూజ, వాస్తు హోమం, స్నపన తిరుమంజనం, సాయంత్రం యాగశాల వైదిక కార్యక్రమాలు, పవిత్ర ప్రతిష్ట అధివాసం, సర్వదైవత్య హోమం చేపడుతారు. ఆగష్టు 20న ఉదయం పుణ్యాహవాచనం, కుంభ ఆరాధన, ప్రధాన హోమములు, స్నపన తిరుమంజనం, పవిత్రాభిమంత్రణ, పవిత్ర సమర్పణము, సాయంత్రం యాగశాల వైదిక కార్యక్రమాలు, మహా శాంతి హోమం, తిరువీధి ఉత్సవం నిర్వహిస్తారు. ఆగష్టు 21వ తేదీన ఉదయం పుణ్యాహవచనం, యాగశాల వైదిక కార్యక్రమములు, స్నపన తిరుమంజనం, సాయంత్రం యాగశాల వైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతి, కుంభ ప్రదక్షిణ, కుంభ సమర్పణం, విశేష ఆరాధన, ఆచార్య, ఆగమ సలహాదారు, ఋత్విక్కులకు బహుమానం, యాజమాన ఆశీర్వాచనం చేపడుతారు' అని టీటీడీ ప్రకటనలో తెలిపింది.

# పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటిసిల గెలుపు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలకు తెరపడింది. రెండు స్థానాలను భారీ మెజార్టీతో టీడీపీ కైవసం చేసుకుంది. ఏపీ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి సొంత గడ్డపై 30 ఏళ్ల తర్వాత టీడీపీ తన జెండా ఎగరవేసింది. దీంతో పార్టీ అగ్రనేతలతో సహా ప్రతి ఒక్కరూ.. సంబరాలు చేసుకుంటున్నారు. ప్రజలు ప్రజాస్వామ్యానికి మద్దతు తెలిపారని హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో టీడీపీ ఘన విజయంపై ఏపీ ఐటీ-, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. పులివెందుల, ఒంటిమిట్ట ప్రజలు వెనుకబడిన తనాన్ని వదిలి అభివృద్ధిని కోరుకున్నారని తెలిపారు. గడచిన 30 ఏళ్లలో తొలిసారి పులివెందులలో నిజమైన ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగాయని పేర్కొన్నారు. అక్కడి ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు- హక్కును వినియోగించుకునే అవకాశం లభించిందని చెప్పారు. ఎన్నికల్లో గెలుపొందిన లతా రెడ్డి, కృష్ణారెడ్డికి అభినందనలు తెలిపారు. టీడీపీ అభ్యర్థులను గెలిపించిన స్థానిక ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలను మంత్రి లోకేశ్ తెలియజేశారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో గెలిచిన లతా రెడ్డికి సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఫోన్ చేశారు. ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచినందుకు లతారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎన్నికల నిర్వాహణ, ఫలితాలపై ఆరా తీశారు. ఈ విజయం ప్రజాస్వామ్యానికి లభించిన గెలుపని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు కూటమి పట్ల ఉంచిన నమ్మకానికి ఇది నిదర్శనమని హర్షం వ్యక్తం చేశారు. టీడీపీ కోసం కష్టపడిన ప్రతి నాయకుడికి, కార్యకర్తలకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. మహిళలు రాజకీయాల్లో రాణించాలని పేర్కొన్నారు. ప్రజలతో కలిసి పనిచేస్తూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని భువనేశ్వరి దిశానిర్దేశర చేశారు.

## ఎప్పటికైనా అఖండ భారత్ ఏర్పాటు తప్పదు



నాగపూర్:అనివార్య పరిస్థితుల్లో ఆనాడు దేశ విభజన జరిగిందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. భారత్-పాకిస్థాన్‌లు విభజనను గుర్తుచేసుకుంటే.. అనివార్య పరిస్థితుల్లోనే నాడు దేశ విభజన జరిగిందని గుర్తించాలని అన్నారు. ఏదో ఒకరోజు మళ్లీ అఖండ దేశంగా భారత్ మారుతుందని గడ్కరీ పేర్కొన్నారు. భారత్‌ను సూపర్ పవర్, విశ్వగురువుగా మార్చాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పిలుపునిచ్చారు. ప్రతి రంగంలో మనం బలంగా ఉంటేనే ప్రపంచం భారత్ మాట వింటుందన్నారు. నాగ్‌పుర్‌లో రాష్ట్ర నిర్మాణ్ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. అప్పట్లో భిన్నత్వంలో ఏకత్వం భావనతో భారత్ దూసుకెళ్తోందన్న ఆయన.. సాయుధ బలగాల పనితీరుపై ప్రశంసలు కురిపించారు. భారత్‌ను 5 ట్రిలియన్ డాలర్లతో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఆత్మనిర్భరత సాధించడంతోపాటు- విశ్వగురువుగా భారత్ మార్చేందుకు కృషి చేయాలని గడ్కరీ పిలుపునిచ్చారు. ప్రతి రంగంలో భారత్ బలంగా ఉంటేనే ప్రపంచం మన మాట వింటుందన్నారు. ఆర్థికంగా, రక్షణ, సైన్స్ అండ్ -టె-క్నాలజీ, వ్యవసాయ, వాణిజ్య రంగాల్లో అగ్రగామిగా ఉండటంతోపాటు- ప్రతి పౌరుడు దేశభక్తితో ఉన్నప్పుడే 'విశ్వగురువు'గా మారుతుందన్నారు.

## వర్షాలపై అప్రమత్తంగా ఉండండి



హైదరాబాద్: వర్షాల వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో భారీ వర్షాలు, సహాయక చర్యలపై ఆయన కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షలో సీఎస్ రామకృష్ణారావు పాల్గొన్నారు.

ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు రూ.కోటి విడుదల చేస్తున్నట్లు- తెలిపారు. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బందిని వెనక్కి పిలిపించాలని కోరారు. వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. వచ్చే 3 రోజుల్లో భారీ వర్షాల దృష్ట్యా జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. వివిధ జిల్లాల్లోని పరిస్థితి గురించి కలెక్టర్లను మంత్రి పొంగులేటి అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాల్లో చేపట్టాల్సిన రక్షణ చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. జీహెచ్‌ఎంసీలో మున్సిపల్, ట్రాఫిక్ విభాగాలు, మెట్రో వాటర్ బోర్డు సమన్వయంతో పని చేయాలన్నారు.మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలకు వాతావరణ శాఖ అధికారులు రెడ్ జోన్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపారు. నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ జిల్లాల్లో అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. మిగతా అన్ని జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉంది.. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు.

# ప్రజాస్వామ్యం గురించి మీరు మాట్లాడడమా?



అమరావతి: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు అసెంబ్లీకి వస్తారా..? రారా అన్నది స్పష్టత ఇవ్వాలని ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. ప్రజాస్వామ్యం గురించి ఇప్పుడు మాట్లాడుతున్న మాజీ ముఖ్యమంత్రి.. ముందు ఆ పార్టీ సభ్యులు అసెంబ్లీకి ఎందుకు రావడం లేదో చెప్పాలని ఆయన నిలదీశారు. ప్రజాస్వామ్య దేవాలయంకు ఆయన ఇచ్చే గౌరవం ఇదేనా? ఆ సభ్యులు ఇచ్చే గౌరవం ఇంతేనా? అని అయ్యన్న ఫైర్ అయ్యారు. వచ్చేనెల 17, 18 నుండి అసెంబ్లీ సమావేశాల జరగవచ్చు అని స్పీకర్ అన్నారు. భారత దేశంలో ఏ పౌరుడు అయినా ప్రజాస్వామ్యం గురించి మాట్లాడితే బావుంటుంది.. కానీ, మాజీ ముఖ్యమంత్రి జగన్ మాట్లాడితే చాలా అసహ్యంగా ఉంటుందని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో ఎన్ని అరాచకాలు జరిగాయి.. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ప్రభుత్వం చేస్తుందని మాజీ సీఎం ఎలా అంటారు అని నిలదీశారు? ఆ రోజు అక్కడ ఒక్క నామినేషన్ వేయలేదు.. టీవీలో చూశాను సీఎంపై అలా మాట్లాడడం ఏంటి? నీకు మెంటల్ వచ్చిందా..? ఇది పద్ధతి కాదు అని హితవుచెప్పారు.. అసలు నీ పార్టీ ఎజెండా ఏంటి..? నీ ఆలోచన ఏంటి? అని ప్రశ్నించారు.. గొప్ప నాయకులే ఓడిపోతారు, గెలుస్తారు.. ఇందిరాగాంధీ, ఎన్టీఆర్ లాంటి నేతలే ఓడిపోయారు.. కానీ, పులివెందులలో ఎప్పుడైనా ఇన్ని నామినేషన్లు వేశారా? అని ప్రశ్నించారు. అంతేకాదు, ఇప్పుడు 11 నామినేషన్లు పడ్డాయని గుర్తుచేశారు. ప్రతి రోజు అసెంబ్లీలో మీ సభ్యుల కోసం 2 ప్రశ్నలు వస్తాయి.. 10 ప్రశ్నల్లో 2 ప్రశ్నలు మీ సభ్యులకు సంఖ్యాపరంగా కేటాయిస్తాం.. అయితే, వైసీపీ ఎమ్మెల్యేలు మాట్లాడుతున్నారు.. కానీ, ప్రశ్నించడానికి అసెంబ్లీకి ఎందుకు రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ మూలంగా రెండు ప్రశ్నలు వేస్ట్ అవుతున్నాయి.. ఆ రెండు ప్రశ్నలు మీరు రాకపోతే చెప్పండి.. ఆ ప్రశ్నలు మరో పార్టీకి కేటాయిస్తాం అన్నారు. సభ్యులు అందరూ అసెంబ్లీకి రావాలి అని కోరుతున్నా.. మీరు వస్తారా... రారా నాకు క్లారిటీ- ఇవ్వండి.. వీటిపై నేను నిర్ణయం తీసుకోవాలి.. మీ వల్ల ప్రశ్నలు మురిగిపోతున్నాయి అని ఫైర్ అయ్యారు స్పీకర్..

అసెంబ్లీలో చాలా కీలకం ప్రింటింగ్ ప్రెస్.. నేను స్పీకర్ గా వచ్చాక ప్రింటింగ్ ప్రెస్ అన్ని తుప్పు పట్టి ఉన్నాయి. ప్రభుత్వం

ఫైనాన్స్ వాళ్లతో మాట్లాడి కొత్త మెషిన్ లు తెచ్చాం.. నూతనంగా వున్న టెక్నాలజీ ఉన్న మెషీన్ తీసుకున్నాం.. నిముషాల్లో కొన్ని వేల పేపర్ లు ప్రింట్ చేసే మెషీన్ ఇది.. ఆటోమేటిక్ మెషీన్ పనిచేస్తుంది. తక్కువ స్థలం లో మెషిన్ పెట్టుకోవచ్చు. దీనితో పాటు- కర్నూలులో ఒకటి.. విజయవాడ లో ఒకటి.. ప్రభుత్వ ముద్రణ చేసే ప్రెస్ లు ఉన్నాయి.. అవి తప్పుపట్టు ఉన్నాయి. వాటిని కూడా రెనోవేట్ చేస్తాం అని స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. గత ప్రభుత్వంలో 5 ఏళ్లలో కేవలం 75 రోజులు పనిదినాలు మాత్రమే నడిచాయి.. భారతదేశంలో ప్రతి అసెంబ్లీ తక్కువలో తక్కువ 60 రోజులు జరగాలి అని పాట్నాలో తీర్మానించాం.. కొత్త ప్రభుత్వంలో ఇప్పటికీ 31 రోజులు సమావేశాలు జరిగాయని తెలిపారు. పులివెందులలో ఓడారని జగన్ ఇష్టారీతిన మాట్లాడుతున్నారని స్పీకర్ అయ్యన్న పాత్రుడు అన్నారు. జగన్ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతుంటే అసహ్యం వేస్తోందన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో అరాచకాలు చేశారని ఆరోపించారు. నామినేషన్లు కూడా వేయనీయకుండా పాలించారని చెప్పారు. పులివెందుల ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హత జగన్‌కు ఎక్కడిది?

ముఖ్యమంత్రి చంద్రబాబుపై జగన్ వ్యాఖ్యలు బాధాకరం.

ప్రజాస్వామ్యవాదులంతా ఆ వ్యాఖ్యలను ఖండించాలి. సెప్టెంబర్ 17 లేదా 18 నుంచి అసెంబ్లీ సమావేశాలు ఉంటాయి.

జగన్, వైకాపా నేతలు ఇకనైనా అసెంబ్లీకి రావాలి. సమస్యలు అడగాల్సిన బాధ్యత ఆ పార్టీ ఎమ్మెల్యేలకు ఉంది. వచ్చే అసెంబ్లీ సమావేశాలకు వస్తారో? రారో ముందే స్పష్టత ఇవ్వాలి. వైకాపా అసెంబ్లీకి రాకుండా ప్రశ్నలు ఎందుకు వేస్తోంది? ప్రశ్నలు అడిగి సభకు రాకుండా సమయాన్ని వృథా చేస్తోంది. అసెంబ్లీకి రాకుండా ప్రశ్నోత్తరాలకు ప్రశ్నలు పంపుతామంటే కుదరదు. వస్తామంటే వైకాపాకు 2 ప్రశ్నలు కేటాయిస్తాం. రాకపోతే ఆ 2 ప్రశ్నలు ఇతర పార్టీలకు ఇచ్చేస్తామని అయ్యన్నపాత్రుడు తెలిపారు.

# ఎన్నికల సంఘానికి గట్టి దెబ్బ



న్యూఢిల్లీ:ఎన్నికల సంఘానికి గట్టి దెబ్బ తగిలింది. బీహార్ ఓటర్ జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది పేర్లను ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరచాలని, వారి పేర్లను తొలగించడానికి గల కారణాలను కూడా అప్‌లోడ్ చేయాలని సూచించింది. ప్రతి ఓటరు దానిని యాక్సెస్ చేయగలిగేలా ఈ జాబితాను ప్రచారం చేయాలని సూచించింది. అయితే.. ఆ 65 లక్షల మంది వివరాలను ఈ నెల 19లోపు బహిర్గతం చేయాలని ఎన్నికల సంఘానికి సుప్రీం కోర్టు ఆదేశించింది. ఈ నెల 22 నాటికి సంబంధిత నివేదికను తమముందు ఉంచాలని సూచించింది. మరో రెండు నెలల్లో ఎన్నికలు జరగనున్న బీహార్‌లో ఓటర్ జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను జస్టిస్ సూర్యకాంత్ విచారించారు. జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మందిలో 22 లక్షల మంది మరణించారని ఎన్నికల సంఘం కోర్టుకు తెలిపింది. 22 లక్షల మంది మరణించినట్లయితే, దానిని బూత్ స్థాయిలో ఎందుకు వెల్లడించలేదని, పౌరుల హక్కులు రాజకీయ పార్టీలపై ఆధారపడి ఉండాలని తాము కోరుకోవడం లేదని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. 65 లక్షల మంది పేర్లను, వారిని తొలగించడానికి గల కారణాన్ని ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరచాల ని సూచించారు. ఆ విషయాన్ని గరిష్ట సర్క్యులేషన్ ఉన్న స్థానిక భాషా వార్తాపత్రికల ద్వారా, దూరదర్శన్, ఇతర ఛానెళ్ల ద్వారా ప్రచారం కల్పించాలని సూచించింది. జిల్లా ఎన్నికల అధికారికి సోషల్ మీడియా హ్యాండిల్ ఉంటే, అక్కడ కూడా నోటీసును ప్రదర్శించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఆ జాబితాలో పేరు ఉన్న వ్యక్తులు తమ పేరును ఎందుకు తొలగించకూడదో పేర్కొంటూ తమ ఆధారాలను జిరాక్స్ కాపీలతో సహా సమర్పించుకోవడానికి అవకాశాలు కల్పించాలని పేర్కొంది. ఓటర్ జాబితా నుంచి తొలగించిన పేర్లను అన్ని పంచాయతీ భవనాలు, బ్లాక్ డెవలప్‌మెంట్, పంచాయతీ కార్యాలయాల నోటీసుబోర్డుపై కూడా ప్రదర్శించాలని, తద్వారా ప్రజలు జాబితాను మాన్యువల్‌గా యాక్సెస్ చేసుకునే వీలుంటుందని తెలిపింది. బిహార్‌లో ఇటీవల నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో 65 లక్షల మంది పేర్లను తొలగించిన విషయం తెలిసిందే. అదేవిధంగా.. ఓటర్ల జాబితాలో పేర్లు గల్లంతైనవారు ఆధార్ కార్డు సమర్పించవచ్చని తెలిపింది. బిహార్‌లో ఎస్‌ఐఆర్ ప్రక్రియను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టులో గురువారం విచారణ కొనసాగింది. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం తన వాదనలు వినిపిస్తూ.. ఓటర్ల జాబితా సవరణ వంటి నిర్ణయాలు తీసుకునేందుకు ఈసీకి అధికారాలు ఉన్నాయి. రాజకీయ వాతావరణంలో పనిచేస్తున్న నేపథ్యంలో.. వివాదాస్పదం కాని నిర్ణయమంటూ ఏదీ లేదు. పార్టీల పోరు మధ్యలో చిక్కుకున్నాం. గెలిస్తే ఈవీఎంలు మంచివని, ఓడిపోతే చెడ్డవని ప్రచారం చేస్తున్నారని పేర్కొంది. ఓటర్ల జాబితాలో మరణించిన, వలసవెళ్లిన, ఇతర నియోజకవర్గాలకు తరలిన ఓటర్ల పేర్లను ఎందుకు వెల్లడించలేరని ఈసీని సర్వోన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. ఆ పేర్లను ఎందుకు బహిర్గతం చేయకూడదని.. తద్వారా బాధితులు 30 రోజుల్లోపు పరిష్కార చర్యలు తీసుకోవచ్చు కదా అని తెలిపింది. పౌరుల హక్కులు రాజకీయ నేతలపై ఆధారపడి ఉండకూడదని భావిస్తున్నట్లు చెప్పింది. అయితే.. తొలగించిన వ్యక్తుల జాబితాను పార్టీలకు ఇచ్చినట్లు- ఈసీ వెల్లడించింది. జిల్లా స్థాయిలో ఈ వివరాలను పంచుకునేందుకు సిద్ధమని తెలిపింది. ఈ క్రమంలోనే ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది ఓటర్ల వివరాలను ఆగస్టు 19 నాటికి బహిర్గతం చేయాలని ఎన్నికల సంఘానికి సుప్రీం కోర్టు ఆదేశించింది. తొలగింపునకు కారణాలు సహా ప్రచురించి.. జిల్లా రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉంచాలని తెలిపింది.

## నల్లగొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు



నల్గొండ:నల్గొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. మైనర్ బాలికపై అత్యాచారం చేసి, ఆపై హత్య చేసిన నిందుతుడికి ఉరిశిక్ష విధిస్తూ సంచలన తీర్పు ఇచ్చింది. పోక్సో, హత్య కేసులో నిందుతుడికి ఉరిశిక్ష విధించింది. అంతేకాదు జరిమానాగా లక్షా పది వేల రూపాయలు కట్టాలని ఆదేశించింది. నిందుతుడికి ఉరిశిక్ష విధించిన నల్గొండ కోర్టుపై బాధిత కుటుంబసభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ కూతురికి ఇన్నాళ్లకు న్యాయం జరిగిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

2013లో మొహమీ ముక్రమ్ అనే వ్యక్తి 12 ఏళ్ల మైనర్ బాలికపై అత్యాచారం చేశాడు. బాలిక ఇంట్లో ఒంటరిగా ఉండటం చూసి అత్యాచారం చేశాడు. అనంతరం మైనర్ బాలికను హత్య చేశాడు. హత్య అనంతరం మృతదేహాన్ని నాలాలో పడేశాడు. మూడు రోజుల తర్వాత పోలీసులు బాలిక మృతదేహాన్ని గుర్తించారు. నిందితుడిపై నల్లగొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. 2015లో ఛార్జ్ షీట్ దాఖలు అయింది. గత 10 ఏళ్లుగా జిల్లా కోర్టులో వాదనలు జరిగాయి. పోక్సో, హత్య నేరం కేసులో తాజాగా నల్గొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. పోక్సో కోర్టు ఇన్‌ఛార్జి న్యాయమూర్తి రోజా రమణి తీర్పు వెలువరించారు. మైనర్ బాలికపై అత్యాచారం చేయడంతో పాటు- హత్యకు పాల్పడిన కేసులో నిందితుడికి పోక్సో చట్టం కింద కోర్టు ఉరిశిక్ష విధించింది. 2013లో నిందితుడు మోహమ్మీ ముకల్లము, 12 ఏళ్ల బాలిక నల్గొండలోని ఇంట్లో ఒంటరిగా ఉండటం చూసి అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం ఆమెను హత్య చేసి మృతదేహాన్ని కాలువలో పడేశాడు. దీనిపై వన్‌టౌన్ పోలీసులు నిందితుడిపై పోక్సో చట్టం, హత్యా నేరం కింద కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై గత 10 ఏళ్లుగా జిల్లా కోర్టులో వాదనలు జరగగా, నేడు పోక్సో కోర్టు ఇన్‌ఛార్జి న్యాయమూర్తి రోజా రమణి తుదితీర్పు వెలువరించారు.

# పోలీస్‌లకు డిగ్రీ కనీస విద్యార్హత

### డిగ్రీ పూర్తిచేయలేని వారికోసం అవకాశం

### ఓపెన్ వర్సిటీతో తెలంగాణ పోలీస్ శాఖ ఒప్పందం




హైదరాబాద్: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ-, తెలంగాణ పోలీసుశాఖ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. దూరవిద్య విధానంలో కానిస్టేబుళ్లు డిగ్రీ చదివేందుకు వీలుగా యూనివర్సిటీ-, పోలీసు అధికారులు ఎంఓయూ చేసుకున్నారు. ఈ మేరకు ఒప్పంద పత్రాలను డీజీపీ జితేందర్, వర్సిటీ- ఉన్నతాధికారులు మార్చుకున్నారు. డిగ్రీ పూర్తికాని కానిస్టేబుళ్లు, ఏఎస్సైలకు దూరవిద్య విధానం అమలు చేయనున్నారు. కానిస్టేబుళ్లకు కోర్సు మెటీ-రియల్, స్టడీ సెంటర్ యాక్సెస్ ఇస్తామని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధికారులు తెలిపారు. దేశంలోనే తొలిసారిగా తెలంగాణా పోలీస్ డిపోర్ట్‌మెంట్‌లో విధులు నిర్వహిస్తున్న వారందరికీ గ్రాడ్యుయేషన్ ఉండాలని నిర్ణయించామని డీజీపీ జితేందర్ తెలిపారు. అందులోభాగంగా గురువారం హైదరాబాద్‌లో తెలంగాణా పోలీస్, బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీల మధ్య ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా డీజీపీ జితేందర్ మాట్లాడుతూ.. పోలీస్ డిపోర్ట్‌మెంట్‌లో 10వ తరగతి, ఇంటర్ చదివి గతంలో ఈ పోలీస్ శాఖలో చేరారని గుర్తు చేశారు. అయితే వారికి గ్రాడ్యుయేషన్ కల్పించాలని పోలీస్ శాఖ నిర్ణయం తీసుకుందన్నారు. వాని గ్రాడ్యుయేషన్ చేయించాలనే ఉద్దేశంతో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీతో ఒప్పందం కుదుర్చు కున్నామని వివరించారు. డిపార్ట్‌మెంట్‌లో దాదాపు కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్స్.. 30 వేల మంది గ్రాడ్యుయేషన్ పూర్తి చేయని వారు ఉన్నట్లు తాము గుర్తించామని పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్లలో పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో అందరూ గ్రాడ్యుయేషన్ చేసిన వారిగా ఉండాలని తమ సంకల్పమని ఈ సందర్భంగా డీజీపీ జితేందర్ స్పష్టం చేశారు. ఇక అంబేద్కర్ యూనివర్సిటీ- వీసీ గంటా చక్రపాణి మాట్లాడుతూ.. దేశంలోని అన్ని రాష్ట్రాల పోలీస్ శాఖలకంటే.. మనం అన్ని రకాలుగా ఉత్తమ స్థానంలో ఉన్నామన్నారు. డీజీపీ జితేంద్రకి వచ్చిన అలోచనే ఇప్పుడు కార్యరూపం దాల్చిందని పేర్కొన్నారు. పోలీస్ శాఖలో ప్రస్తుతం వివిధ విభాగాల్లో, పలు పోస్టుల్లో పని చేస్తున్న వారిలో కొందరికి డిగ్రీ అర్హత లేదని తెలిపారు. పలు కారణాలతో డిగ్రీ చేయకపోవడం లేదా డిగ్రీ మధ్యలోనే ఆపేసిన వాళ్లు సైతం ఉన్నారని వివరించారు. అలాంటి వారికి మా యూనివర్సిటీ- ద్వారా ఓపెన్ డిగ్రీ చేసే అవకాశం కల్పిస్తున్నామన్నారు. అంతే కాకుండా.. వీళ్లకు అదనంగా పోలీసింగ్‌కి కావాల్సిన శిక్షణ సైతం అందిస్తామని తెలిపారు. ఒక వైపు విధులు నిర్వహిస్తూనే.. మరోవైపు చదువుకునే వెసులుబాటు- కల్పించనున్నామని తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలోని ట్రైనింగ్ సెంటర్లను తాము ఈ అభ్యర్థుల కోసం వినియోగించుకోనున్నామని వీసీ ఘంటా చక్రపాణి చెప్పారు.

## యూపిలో మాఫియ ఆగడాలకుచెక్

**లక్నో:** యూపీలో మాఫియా ఆగడాలపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఉక్కుపాదం మోపుతున్నారని సమాజ్‌వాదీ పార్టీ ఎమ్మెల్యే పూజా పాల్ అభినందించారు. అయితే

ఆమె ప్రశంసలపై ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ..ఆమెను పార్టీ నుంచి బహిష్కరించారు. ఇక వివరాల్లోకి వెళితే...తన భర్త బీఎస్పీ మాజీ ఎమ్మెల్యే రాజు పాల్ హత్య కేసులో నిందితుడిగా ఉన్న అతీక్ అహ్మద్‌ను సమాధి చేసిన యోగి ప్రభుత్వం, తనతోపాటు- అనేక మంది మహిళా బాధితులకు న్యాయం చేసిందని పూజాపాల్ అన్నారు. అసెంబ్లీలో విజన్ డాక్యుమెంట్ 2047పై 24 గంటల పాటు- సాగిన సుదీర్ఘ చర్చలో పాల్గొన్న ఆమె.. నేరాల అదుపు కోసం తీసుకుంటున్న చర్యలపై రాష్ట్రం మొత్తం ముఖ్యమంత్రివైపే చూస్తోందన్నారు. నా భర్తను చంపింది ఎవరో అందరికీ తెలుసు. అతీక్ అహ్మద్ వంటి నేరగాళ్లపై అందరూ మౌనంగా ఉన్నప్పుడు అతడికి వ్యతిరేకంగా నా గళాన్ని వినిపించా. ఆ పోరాటంలో అలసిపోతున్న సమయంలో సీఎం యోగి నాకు న్యాయం చేశారు. నా వేదన విని న్యాయం చేసిన సీఎంకు కృతజ్ఞతలు. అతీక్ వంటి నేరగాళ్లపై తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయం. రాష్ట్రం మొత్తం నేడు ముఖ్యమంత్రిపై పూర్తి విశ్వాసంతో ఉందని పూజా పాల్ పేర్కొన్నారు. యూపీలో 2005లో బహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే రాజు పాల్ హత్యకు గురికావడం అప్పట్లో సంచలనం రేపింది. పూజా పాల్‌ను వివాహం చేసుకున్న 10 రోజులకే ఆయన హత్యకు గురయ్యారు. నాటి ఉప ఎన్నికల్లో రాజుపాల్ చేతిలో ఓటమి పాలైన అష్రాఫ్ అహ్మద్ సోదరుడు అతీక్ సాయంతో ఈ దారుణానికి పాల్పడినట్లు- ఆరోపణలు వచ్చాయి. గ్యాంగ్‌స్టర్ నుంచి రాజకీయ నేతగా ఎదిగిన అతీక్ అహ్మద్ గతంలో ఎమ్మెల్యేగా, ఎంపీగానూ పనిచేశాడు. అతీక్‌పై దాదాపు 100 క్రిమినల్ కేసులున్నాయి. ఆ తర్వాత వేర్వేరు కేసుల్లో అతీక్, అష్రాఫ్‌లు దోషులుగా తేలారు. 2023 ఏప్రిల్‌లో ఓ కేసు విచారణ సందర్భంగా వైద్య పరీక్షల కోసం తరలిస్తున్న సమయంలో జర్నలిస్టుల్లా వచ్చిన ముగ్గురు వ్యక్తులు అతీక్, అష్రాఫ్‌లను తుపాకులతో కాల్చి చంపారు. అంతకు కొన్ని గంటల ముందే అతీక్ కుమారుడు అసద్ కూడా పోలీసు ఎన్‌కౌంటర్‌లో మరణించాడు. అయితే మాఫియా ఆగడాలపై ఉక్కుపాదం మోపుతున్నారంటూ సీఎం యోగి ఆదిత్యనాథ్‌పై ఎస్పీ ఎమ్మెల్యే పూజా పాల్ ప్రశంసలు కురిపించిన వ్యవహారం కాస్త స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. ఈ క్రమంలోనే గంటల వ్యవధిలోనే ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ ఆమెపై చర్యలకు ఉపక్రమించారు.



# సెంటిమెంట్ కంటిన్యూ..

దర్శక ధీరుడు రాజమౌళి తన సినిమాల్లో హీరోల మెడలో లాకెట్లను డిజైన్ చేయించడం ఒక సెంటిమెంట్ గా భావిస్తారని తెలుస్తోంది. SSMB29' లో మహేష్ బాబు కోసం త్రిశూలం, ఢమరుకం, నంది కలిగిన లాకెట్‌ను ప్రత్యేకంగా తయారు చేయించారు. ఈ లాకెట్ పోస్టర్ విడుదలైన వెంటనే ట్రెండింగ్ అవ్వడంతో, ఒక ఈ-కామర్స్ సైట్ దీనిని విక్రయిస్తుండటం విశేషం. రాజమౌళి సెంటిమెంట్ మరో బ్లాక్ బస్టర్ విజయాన్ని అందిస్తుందని అభిమానులు భావిస్తున్నారు.

దర్శక ధీరుడు ఎస్.ఎస్ రాజమౌళి తన సినిమాల విషయంలో ఎంత పర్ఫెక్ట్ గా ఉంటారనేది ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. సినీ ఇండస్ట్రీలో అందరికీ సెంటిమెంట్స్ ఉన్నట్లే, మన జక్కన్నకి కూడా కొన్ని చిన్న చిన్న సెంటిమెంట్లు ఫాలో అవుతుంటారు. ఆయన సినిమాల్లో కొన్ని కామన్ పాయింట్స్ ఉంటాయి. మనం సరిగ్గా గమనిస్తే, హీరో పాత్రల కోసం స్పెషల్ లాకెట్స్ ని డిజైన్ చేయిస్తుంటారనే సంగతి అర్థమవుతుంది. ఇప్పుడు SSMB29" మూవీకి కూడా రాజమౌళి అదే రిపీట్ చేస్తున్నారు.

రాజమౌళి తెరకెక్కించిన 'సింహాద్రి' సినిమాలో జూనియర్ ఎన్టీఆర్ మెడలో పులిగోరుతో ఉన్న తాడు ఉంటుంది. 'సై' చిత్రంలో హీరో నితిన్ రెండు మూడు లాకెట్స్ వేసుకొని కనిపిస్తారు. ఫైట్ సీన్స్ లో ఒకరమైన లాకెట్, సాంగ్స్ లో ఇంకో విధమైన లాకెట్ ధరించి ఉంటారు. 'ఛత్రపతి' సినిమాలో ప్రభాస్ మెడలో శంఖంతో ఉన్న లాకెట్ కనిపిస్తుంది. 'విక్రమార్కుడు' సినిమాలో రవితేజ పోషించిన అత్తిలి సత్తిబాబు క్యారక్టర్ ఒక తాయిత్తు కట్టుకొని కనిపిస్తాడు. 'మగధీర' మూవీలో రామ్ చరణ్ మెడలో కూడా లాకెట్ ఉంటుంది.

'యమదొంగ'లో ఎన్టీఆర్ మెడలో ఒక రౌండ్ లాకెట్ కనిపిస్తుంది. 'మర్యాదరామన్న' చిత్రంలో సునీల్, 'ఈగ'లో నాని కూడా మెడలో ఏదో ఒక లాకెట్ తోనే కనిపిస్తారు. 'బాహుబలి' సినిమాలోనూ రాజమౌళి ఇదే పద్ధతి ఫాలో అయ్యాడు. ప్రభాస్ పోషించిన శివుడు పాత్ర మెడలో శివలింగం లాకెట్ ఉన్న దారం ఉంటుంది. SSMB29' మూవీలో రామ్ చరణ్ మెడలో ఓం అనే సింబల్ తో చేసిన లాకెట్ వేసుకుంటారు. కొమురం భీమ్ పాత్రలో తారక్ మెడలో పులిగోరుతో ఉన్న ఓ గొలుసు ఉంటుంది. అక్తర్ గా వేషధారణ మార్చుకున్న తర్వాత తాయిత్తు లాంటి లాకెట్ కనిపిస్తుంది.

రాజమౌళి ప్రస్తుతం మహేష్ బాబుతో ఓ గ్లోబ్ ట్రాటింగ్ మూవీ తెరకెక్కిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఇటీవల మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా అధికారికంగా ఈ చిత్రాన్ని ప్రకటించారు. మహేష్ లుక్ కనిపించకుండా ఓ స్పెషల్ పోస్టర్ ను రిలీజ్ చేశారు. SSMB29' సినిమాలో జక్కన్న ఓ కొత్త లాకెట్ డిజైన్ చేయించారు. దాన్ని ఒక రుద్రాక్ష మాలకు జోడించి మహేష్ మెడలో వేశారు. ఇది సినీ ప్రియులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. మహేష్ బాబుతో ఫారెస్ట్ బ్యాక్ డ్రాప్ యాక్షన్ అడ్వెంచర్ మూవీ చేస్తున్నట్లుగా రాజమౌళి ఇది వరకే క్లారిటీ ఇచ్చారు. ఇండియన్ మైథాలజీతో లింక్ చేస్తూ సరికొత్త కథను చెప్పబోతున్నారని చాలా రోజులుగా ప్రచారం జరుగుతోంది. SSMB29' అనౌన్స్ మెంట్ పోస్టర్ లో మహేష్ బాబు మెడలో లాకెట్ చూసి, ఆయన పరమ శివుని భక్తుడిగా కనిపిస్తారేమో అనే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.



# బ్రహ్మానందం ఇంట్లో చరణ్ దంపతుల సందడి..

గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్, భార్య ఉపాసనతో కలిసి కామెడీ కింగ్ బ్రహ్మానందం ఇంటిని సందర్శించారు. బ్రహ్మానందం చిన్న కుమారుడు డాక్టర్ సిద్ధార్థ్ దంపతులకు ఇటీవలే బిడ్డ పుట్టడంతో ఆయన మరోసారి తాత అయ్యారు. ఈ శుభ సందర్భంలో ఆదివారం మధ్యాహ్నం చరణ్, ఉపాసన వారింటికి వెళ్లి సడెన్ సర్‌ప్రైజ్ ఇచ్చారు. కుటుంబసభ్యులను ఆప్యాయంగా పలకరిస్తూ, బ్రహ్మానందాన్ని గట్టిగా హత్తుకున్న చరణ్ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అభిమానులు ఫోటోలను షేర్ చేస్తూ శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

తెలుగు సినీ పరిశ్రమలో బ్రహ్మానందం అంటే ఓ చరిత్ర. కొన్ని కోట్ల మందిని నవ్వించడానికే పుట్టిన కారణజన్ముడాయన. మూడు దశాబ్దాలుగా వందల చిత్రాల్లో నటించిన బ్రహ్మానందం అత్యధిక చిత్రాల్లో నటించిన యాక్టర్‌గా ఇప్పటికే గిన్నిస్‌బుక్‌లోకి ఎక్కారు. కొందరు నటిస్తే నవ్వు పుడుతుంది. కానీ బ్రహ్మానందాన్ని చూస్తేనే ఎవరైనా నవ్వాల్సిందే. ఆయన మొహంలోనే అంతటి శక్తి పెట్టాడేమో దేవుడు అనిపించక మానదు. వయసు మీద పడటంతో ఇటీవల కాలంలో సినిమాలు తగ్గించినా అప్పుడప్పుడూ ప్రేక్షకుల్ని పలకరిస్తూనే ఉన్నారు. అంతేకాదు సినిమా ఈవెంట్లకు హాజరవుతూ ప్రేక్షకులని అలరిస్తున్నారు. తాజాగా బ్రహ్మానందం ఇంట్లో గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ సందడి చేశారు. భార్య ఉపాసన తో కలిసి ఆయన ఇంటికెళ్లిన చరణ్.. కుటుంబసభ్యులను ఆప్యాయంగా పలకరించారు. బ్రహ్మానందం చిన్న కుమారుడైన డాక్టర్ సిద్ధార్థ్ దంపతులకు ఇటీవలే బిడ్డ జన్మించడంతో బ్రహ్మానందం మరోసారి తాత అయ్యారు. ఈ నేపథ్యంలోనే ఆదివారం మధ్యాహ్నం రామ్‌చరణ్, ఉపాసన వారింటికి వెళ్లి సడెన్ సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆ ఫోటోల్లో బ్రహ్మానందాన్ని చరణ్ గట్టిగా హత్తుకున్న దృశ్యాలు నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. సిద్ధార్థ్ వివాహం 2023, ఆగస్టులో హైదరాబాద్‌కి చెందిన ప్రముఖ డాక్టర్ పద్మజ వినయ్‌ల కుమార్తె ఐశ్వర్యతో జరిగింది. ఈ వివాహ వేడుకకు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

ఇక బ్రహ్మానందం సినీ కెరీర్ విషయానికొస్తే... జంధ్యాల డైరెక్షన్‌లో తెరకెక్కిన 'అహ నా పెళ్లంట' చిత్రంతో సినీ రంగంలో అడుగుపెట్టిన ఆయన వివిధ భాషల్లో 1200కి పైగా చిత్రాల్లో నటించినందుకు 2010లో ఆయన గిన్నిస్‌బుక్ రికార్డుల్లోకి ఎక్కారు. కళా రంగానికి ఆయన చేసిన సేవలకు గాను 2009లో కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీతో సత్కరించింది. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేటు ప్రదానం చేసింది. ఇక ఆయన వివిధ సంఘాల నుంచి అందుకున్న పురస్కారాలు, అవార్డులకు లెక్కేలేదు. వాటి కోసం బ్రహ్మానందం తన ఇంట్లో ప్రత్యేకంగా ఓ గదినే కేటాయించారంటేనే అర్థం చేసుకోవచ్చు. ఇక సోషల్‌మీడియాలో బ్రహ్మానందం క్రేజ్ అంతా ఇంతా కాదు. ఒకరకంగా చెప్పాలంటే మీమర్స్ అందరూ ఆయన్ని దేవుడిగా వర్ణిస్తుంటారు. బ్రహ్మానందం కూడా వారిపై అంతే ప్రేమని చూపిస్తుంటారు.



# తెలుగు వెర్షన్‌లో సీన్స్‌కి కత్తెర

యంగ్ టైగర్ ఫ్యాన్స్ ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్న సినిమా 'వార్ 2'. జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ ప్రధాన పాత్రల్లో నటించిన భారీ స్పై యాక్షన్ మూవీ ఇది. పేరుకి హిందీ సినిమా అయినప్పటికీ, తారక్ కారణంగా తెలుగులోనూ మంచి హైప్ క్రియేట్ అయింది. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్ కు అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. ఆదివారం సాయంత్రం హైదరాబాద్ లో నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ గ్రాండ్ సక్సెస్ అయింది. మరో మూడు రోజుల్లో థియేటర్లలోకి వార్ సీక్వెల్ వస్తుందనగా.. ఇప్పుడు సినీ ప్రియులను నిరాశకు గురి చేసే ఓ బ్యాడ్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.

'వార్ 2' సినిమాలో బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ హీరోయిన్‌గా నటించిన సంగతి తెలిసిందే. ఆమె హృతిక్ రోషన్ కు జోడీగా కనిపించనున్నారు. వీరిద్దరి మధ్య షూట్ చేసిన ఓ పాటను ఈ మధ్యనే మేకర్స్ రిలీజ్ చేశారు. ఇందులో కియారా టూ పీస్ బికినీలో రచ్చ చేసింది. కొన్ని రోజుల పాటు ఆమె ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాని షేక్ చేశాయి. పెళ్లయినా ఏమాత్రం హద్దులు లేకుండా గ్లామర్ ట్రీట్ అందించడంపై నెటిజన్లు తెగ కామెంట్లు చేశాయి. కియారా బికినీ షాట్స్ బిగ్ స్క్రీన్ మీద దుమారం రేపుతాయని అందరూ భావించారు. అయితే ఆ సీన్స్ కి సెన్సార్ కత్తెర వేసినట్లుగా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది.

'వార్ 2' చిత్రానికి సెన్సార్ బోర్డ్ మూడు భాషల్లోనూ 'యూ/ఏ' సర్టిఫికెట్ ఇచ్చింది. అంటే 16 ఏళ్ల కంటే పైబడిన వారందరూ ఈ సినిమా చూడొచ్చు. అయితే 'యూ/ఏ' ఇవ్వడానికి సెన్సార్ సభ్యులు కియారా అద్వానీ నటించిన ఆ బికినీ సీన్స్‌ను తొలగించాలని సూచించారట. లేకపోతే పెద్దలకు మాత్రమే పరిమితం చేసే 'ఎ' సర్టిఫికేట్ జారీ చెయ్యాల్సి వస్తుందని చెప్పారట. దీంతో 9 సెకన్ల పాటు ఉన్న ఆ సన్నివేశాలను కట్ చేశారట. ఎలాగూ టీజర్, సాంగ్ కారణంగా ఆ సీన్స్ వైరల్ అయ్యాయి కాబట్టి.. డిలీట్చేసినా ఇబ్బందేమీ ఉండదని మేకర్స్ భావించారట. ఇందులో నిజమెంతనేది తెలియదు కానీ.. ఫ్యాన్స్ మాత్రం ఈ వార్త చదివి కాస్త నిరాశ చెందుతున్నారు.

ఇదిలా ఉంటే, 'వార్ 2' హిందీ వెర్షన్ నిడివి 2 గంటల 53 నిమిషాల 24 సెకన్లు వస్తే.. తెలుగు, తమిళ వెర్షన్స్ మాత్రం 2 గంటల 51 నిమిషాల 44 సెకన్ల రన్ టైమ్ వచ్చింది. అంటే హిందీలో కంటే 2 నిమిషాల తక్కువ లెన్త్ తో తెలుగులో విడుదల కాబోతుందన్నమాట. దీంతో సినిమాలో ఏ సన్నివేశాలను తొలగించారో అని అభిమానులు ఆలోచిస్తున్నారు. ఏదేమైనా ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ గా నిలవడం ఖాయమని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.



# 'కేరాఫ్ కంచరపాలెం' డైరెక్టర్ మూవీ...

'కేరాఫ్ కంచరపాలెం' ,'ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య' వంటి చిత్రాలతో దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న వెంకటేశ్ మహా చాలా రోజుల గ్యాప్ తర్వాత తన కొత్త సినిమాను ప్రకటించాడు. ఆర్‌బీ అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమాలో సత్యదేవ్ కథానాయకుడిగా నటించబోతుండగా.. జీఎంబీ, శ్రీచక్ర ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌లపై మహేశ్‌బాబు, అనురాగ్ రెడ్డి నిర్మించబోతున్నారు. ఈ చిత్రం ఫస్ట్ లుక్‌ని మంగళవారం విడుదల చేయనున్నారు. 'కేరాఫ్ కంచరపాలెం' 'ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య' వంటి చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు దర్శకుడు వెంకటేష్ మహా . ఇప్పుడు ఆయన టాలెంటెడ్ యాక్టర్ సత్యదేవ్‌తో ఓ ప్రాజెక్టుని ప్రకటించారు.అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ చిత్రాన్ని జీఎంబీ, శ్రీచక్ర ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌లపై మహేశ్ బాబు, అనురాగ్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ సినిమా టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్‌ని మంగళవారం మధ్యాహ్నం 12 గంటల 12 నిమిషాలకు విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో భావోద్వేగ కథలు చెప్పడంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న వెంకటేష్ మహా.. చాలాకాలంగా ఖాళీగా ఉన్నాడు. తాజాగా ఓ ప్రాజెక్ట్ ప్రకటించడంతో ఈసారి ఎలాంటి సబ్జెక్ట్‌తో వస్తాడోనని ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు.

వెంకటేష్ మహా.. తన సినిమాలతోనే కాదు కామెంట్స్‌తోనూ వార్తల్లో నిలుస్తూ ఉంటాడు. రెండేళ్ల క్రితం 'కేజీఎఫ్' సినిమా గురించి ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఆయన్ని టార్గెట్ చేస్తూ నెటిజన్లు రెచ్చిపోవడంతో చివరికి వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. 'విలువలని పక్కనబెట్టి మేం కూడా గన్ను పట్టుకుంటే బాబులాంటి సినిమాలు తీస్తాం. కానీ అలా చేయలేకపోతున్నాం. ఒక తల్లి కొడుకుని బాగుపడమని చెబుతుంది కానీ.. నీచ్ కమీన్ అవ్వు, బంగారం దోచుకో అని చెప్పదు. కానీ అలాంటి కథలతో సినిమాలు చేస్తే జనాలు ఎగేసుకెళ్లి రూ.కోట్ల రూపాయలు కలెక్షన్లు ఇస్తున్నారు. అలాంటి చెత్త సినిమాలు ఓటీటీలో రావాలి.. మాలాంటివాళ్లు తీసే సాఫ్ట్ సినిమాలు థియేటర్లలో ఆడాలి' అన్నారు. దీంతో నెటిజన్లకు చిర్రెత్తుకొచ్చింది. మీరు మంచి సినిమాలు తీస్తే చూడటానికి ప్రేక్షకులు రెడీగా ఉన్నారు. మీకు తీయడం చేతగాక.. తీసిన వాళ్ల మీద పడి ఎందుకు ఏడుస్తున్నారంటూ మండిపడ్డారు. నువ్వు తీసిందే రెండు సినిమాలు అందులో ఒకటి రీమేక్. నువ్వు కూడా సినిమాల గురించి మాట్లాడుతున్నావా? అని ఇచ్చిపడేశారు. దీంతో అప్పటినుంచి వెంకటేష్ మహా పెద్దగా కనిపించలేదు. తాజాగా సత్యదేవ్‌తో ఆయన ప్రాజెక్ట్ ప్రకటించడంతో ఈసారి ఏ సబ్జెక్ట్‌తో వస్తున్నాడోనని సినీ ప్రేక్షకులు ఆసక్తిగా గమనిస్తున్నారు. ఇక టాలెంటెడ్ యాక్టర్‌గా గుర్తింపు పొందిన సత్యదేవ్ ఇటీవలే 'కింగ్‌డమ్'లో విజయ్ దేవరకొండకి అన్నగా నటించి మెప్పించాడు. ఇటీవల హీరోగా ఆయన చేసిన సినిమాలు ఫ్లాప్ కావడంతో క్యారెక్టర్ ఆర్టిస్టుగా అయినా నటించేందుకు సత్యదేవ్ రెడీగా ఉంటున్నాడు. ఈ నేపథ్యంలోనే 'కింగ్‌డమ్'తో మంచి ఛాన్స్ అందుకున్నాడు.

# హిట్ కళ కనిపిస్తోంది!

మాస్ మహరాజ్ రవితేజ, శ్రీలీల జంటగా భాను భోగవరపు దర్శకత్వంలో రూపొందిన 'మాస్ జాతర' చిత్రం వినాయక చవితి సందర్భంగా ఈ నెల 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ సినిమాను సంయుక్తంగా నిర్మించారు. షూటింగ్ పూర్తిచేసుకుని ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉన్న ఆగస్టు 27న థియేటర్లలో విడుదల కానుంది. ఈ క్రమంలో మేకర్స్ సోమవారం టీజర్‌ను విడుదల చేశారు. మాస్ మహరాజ్ రవితేజ , శ్రీలీల జంటగా భాను భోగవరపు దర్శకత్వంలో తెరకెక్కిన 'మాస్ జాతర' మూవీ రిలీజ్‌కి సిద్ధమవుతోంది. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తిచేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోన్న ఈ చిత్రం ఈ నెల 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే మేకర్స్ సోమవారం టీజర్‌ని వదిలారు. ఎనర్జీకి కేరాఫ్ అడ్రస్‌గా కనిపించే రవితేజ నుంచి ఫ్యాన్స్ ఏం ఆశిస్తారో అంతకుమించిన అంశాలన్నీ టీజర్‌లో కనిపిస్తున్నాయి. యాక్షన్, లవ్, ఫ్యామిలీ సెంటిమెంట్ వంటి అంశాలతో రవితేజ వింటేజ్ ఎనర్జీతో ఆడియన్స్‌కి ఫుల్ మీల్స్ పెట్టేలా కనిపిస్తున్నాడు. శ్రీలీల మరీ అమాయకంగా కనిపిస్తోంది.

బొమ్మ పక్కా రొటీన్‌గా కనిపిస్తోన్న అన్ని కమర్షియల్ అంశాలు జోడించి మేకర్స్ సేఫ్ గేమ్ ఆడినట్లు తెలుస్తోంది. టీజర్ ఆఖర్లో రాజేంద్రప్రసాద్ 'అడ్రస్ పెట్టు' అనే డైలాగ్‌తో ఫ్యాన్ వార్ అంశాన్ని జోడించారు. 'ఆయన డిపార్ట్‌మెంట్ తప్ప అన్ని డిపార్ట్‌మెంట్లలోనూ వేలు పెడుతూ ఉంటాడు' అనే డైలాగ్‌తో రవితేజ క్యారెక్టర్ ఎలా ఉండబోతుందో క్లారిటీ ఇచ్చేశారు. రవితేజ, శ్రీలీల




కాంబినేషన్లో వస్తోన్న రెండో చిత్రమిది. గతంలో వీరిద్దరు కలిసిన నటించిన 'ధమాకా' మంచి విజయం అందుకున్న సంగతి తెలిసిందే. ఇందులో లక్ష్మణ్ భేరి అనే రైల్వే పోలీస్ పాత్రలో రవితేజ కనిపించబోతున్నాడు. ఓ సీన్‌లో రవితేజ బిర్యానీ తింటోన్న విధానం 'ఖైదీ' మూవీలో కార్తిని గుర్తుకుతెస్తోంది. మొత్తానికి రవితేజ నుంచి ఆడియన్స్ ఏదైతే ఆశిస్తారో అన్ని హంగులు ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నట్లు టీజర్ చూస్తుంటే తెలుస్తోంది.

# సీన్లు రీషూట్!

ప్రభాస్ నటిస్తున్న 'రాజాసాబ్' హారర్ ఫాంటసీ చిత్రం డిసెంబర్‌లో రిలీజ్ కానుంది. మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ మొదలై చాలాకాలం అయినా ఇంకా పూర్తి కాలేదు. భారీ సెట్లు, వీఎఫ్ఎక్స్ ఉన్న ఈ చిత్రంలో వరుస రీషూట్లు జరుగుతున్నాయి. అవుట్‌పుట్ పట్ల అసంతృప్తి కారణంగా మళ్లీ మళ్లీ సన్నివేశాలు తీస్తున్నారని సమాచారం. ఇందులో సంజయ్ దత్ భారీ భూతంగా, ప్రభాస్‌తో పోరాట సన్నివేశంలో పిడికిలిలో పట్టుకునే సీన్‌పై మేకర్స్ డైలామాలో ఉన్నారట. ప్రభాస్ ఇమేజ్ దెబ్బతినకూడదని ఆ సీన్ ఉంచాలా వద్దా అనేది తేల్చుకోలేకపోతున్నట్లు తెలుస్తోంది.

'బాహుబలి', 'బాహుబలి 2' సినిమాలతో పాన్ ఇండియా హీరోగా మారిపోయాడు రెబల్ స్టార్ ప్రభాస్ . ఆయన సినిమా వస్తోందంటే తెలుగులోనే ఇండియా రేంజులో హైప్ క్రియేట్ అయిపోతుంది. ఎంతో మంది హీరోలు తన సినిమా మొత్తం కలెక్షన్లే రూ.100 కోట్లు దాటడానికి ఆపసోపాలు పడుతుంటే ప్రభాస్ తొలిరోజే రూ.200 కోట్లు ఈజీగా దాటేస్తుంటాడు. ప్రస్తుతం ప్రభాస్ నాలుగైదు సినిమాలతో బిజీగా ఉన్నాడు. మారుతి డైరెక్షన్లో ' ది రాజా సాబ్ ' చేస్తుండగా, హను రాఘవపూడి దర్శకత్వంలో 'ఫౌజీ'లో నటిస్తున్నాడు. వీటి తర్వాత సందీప్ రెడ్డి వంగాతో 'స్పిరిట్' పట్టాలెక్కనుంది. ఇంకా ఆయన చేతిలో సలార్ 2, కల్కి 2.. చిత్రాలు ఉన్నాయి. అయితే ప్రస్తుతం ప్రభాస్ ఫ్యాన్స్ కళ్లన్నీ 'ది రాజా సాబ్' మీదే ఉన్నాయి. ప్రభాస్ తన కెరీర్లోనే తొలిసారి రొమాంటిక్ హారర్ జోనర్లో నటిస్తుండటంతో దీనిపై భారీ అంచనాలున్నాయి. ఇటీవల రిలీజ్ చేసిన టీజర్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ నిర్మిస్తోన్న ఈ చిత్రం డిసెంబర్ 5న రిలీజ్ కానుంది. అన్నీ అనుకున్నట్లుగా జరిగితే ఈ చిత్రం ఇప్పటికే విడుదలయ్యేది.

కానీ షూటింగ్ ఆలస్యం కావడం, ఇతర కారణాలతో వాయిదా పడుతూ డార్లింగ్ ఫ్యాన్స్ సహనాన్ని పరీక్షిస్తోంది. ఇటీవల మారుతి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఇలాంటి కాన్సెప్ట్ ఇప్పటివరకు ఇండియాలో రాలేదని తెలిపాడు. అయితే స్టోరీ నెరేషన్లో మారుతి కన్ఫ్యూజ్ అవుతుండటం వల్ల షూటింగ్ ఆలస్యమవుతున్నట్లు తెలుస్తోంది. హారర్ మూవీ కావడంతో ఇందులో వీఎఫ్ఎక్స్‌కి చాలా ప్రాధాన్యత ఉంది. అయితే ఇప్పటివరకు జరిగిన షూటింగ్‌కి సంబంధించి చాలా సీన్లపై మారుతి కన్ఫ్యూజన్‌లో ఉన్నాడట. అవి ప్రేక్షకుల్ని మెప్పించడం కష్టమేనన్న ఆందోళనలో చాలావాటిని రీషూట్ చేస్తున్నాడట. దీంతో ఈ సినిమా ఇంకా ఓ కొలిక్కి రాలేనట్లుగా తెలుస్తోంది.



ముఖ్యంగా ఈ సినిమాలో ఓ సీన్‌పై డైరెక్టర్‌తో పాటు యూనిట్ మొత్తం డైలమాలో ఉందట. ఓ సీన్‌లో సంజయ్ దత్ భారీ భూతంగా, ప్రభాస్‌ని మామూలు మనిషిగా చూపించారట. ఇద్దరి మధ్య వచ్చే పోరాట సన్నివేశంలో సంజయ్ కంటే ప్రభాస్ ఆకారంలో చాలా చిన్నగా కనిపిస్తారట. అయితే భారీ క్రేజ్ ఉన్న ప్రభాస్‌ని అలా చూపిస్తే ఫ్యాన్స్ హర్ట్ అవుతారేమోనన్న అనుమానం మేకర్స్‌లో కలిగిందట. దీంతో ఆ సీన్ ఉంచాలా.. లేక వేరేలా షూట్ చేయాలా అన్న సందిగ్ధంలో పడ్డారట. అసలే ఫ్లాపుల్లో ఉన్న మారుతి.. ప్రభాస్ లాంటి పెద్ద హీరోతో వచ్చిన మంచి అవకాశాన్ని సరిగ్గా ఉపయోగించుకోలేకపోతున్నాడన్న విమర్శలు వస్తున్నాయి. మరి ఈ విమర్శలకి 'ది రాజా సాబ్'తో సమాధానం చెబుతాడో లేదో తెలియాలంటే రిలీజ్ వరకు ఆగాల్సిందే.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,